




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ఎన్టీఆర్ కృష్ణా

బుధవారం 17 సెప్టెంబర్ 2025 పేజీలు 8


అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకుంటూ..

# 'విజయవాడ ఉత్సవ్'



- విజయవాడ ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేలా విజయవాడ ఉత్సవ్ వేడుకలు
- మంత్రులు సత్యకుమార్ యాదవ్, కొలుసు పార్థసారథి, ఎంపీ కేశినేని శివనాథ్ వెల్లడి
- ఫెస్టివల్ ను విజయవంతం చేసేందుకు సహకారం అందిస్తామన్న ఎమ్మెల్యేలు, నగర ప్రముఖులు
- నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్లో విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం
- విజయవాడ ఉత్సవాలను దిగ్విజయం చేయడంపై ప్రజాప్రతినిధుల చర్చలు

**విజయవాడ బ్యూరో, మేజర్ న్యూస్ :** దేశవ్యాప్తంగానే కాదు ప్రపంచ వ్యాప్తంగా దసరా అంటే విజయవాడకు వెళ్లాలనిపించేలా విజయవాడ ఉత్సవ్ ఫెస్టివల్ నిర్వహిస్తామని, ఈ ఫెస్టివల్‌ను విజయవంతం చేసేందుకు తమ వంతు సహకారం అందిస్తామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర, సమాచార శాఖ మంత్రి పార్ధసారధి తెలిపారు. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్లో మంగళవారం విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా మంత్రులతో పాటు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య పాల్గొనగా, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ సభాధ్యక్షత వహించారు. విజయవాడ ఉత్సవ్‌ను విజయవంతం చేసేందుకు

మిగతా 2లో

## సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సమన్వయంతో పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. పెనమలూరు నియోజకవర్గం పెనమ లూరు మండలం పోరంకి లోని మురళి రిసార్ట్స్లో మంగళవారం సాయంత్రం జరుగుతున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం సజీవ చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేం దుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్న సందర్భంగా మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ వీ విద్యాసాగర్ నాయుడుతో కలిసి అక్కడ ముందస్తు భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్ ఇంద్రసేనారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పూర్వపు ఉపరాష్ట్రపతి ఎం వెంకయ్య నాయుడు, శాసనసభ్యులు తదితర ప్రముఖులు విచ్చేస్తు న్నారన్నారు. వేదిక, సీటింగ్ ఏర్పాట్లు వెంటనే సజావుగా పూర్తి చేయాలన్నారు.

మిగతా 2లో...



భూ కబ్జా దారులు, భూ బకాసురులను

## బాయ్ కాట్ చేయాలి

ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)

విజయవాడ ఉత్సవ్ పై ఆరోపణలు చేసే వైసీపీ నేతల పై ఆగ్రహం

**విజయవాడ మేజర్ న్యూస్ :** విజయవాడ ఉత్సవ్ పై అవాస్తవ ఆరోపణలు చేస్తూ.. అడ్డుకోవాలని చూస్తున్న ఉమ్మడి కృష్ణ జిల్లాలో వైసీపీకి చెందిన ఆ ముగ్గురు నేతలు చరిత్ర హీనులుగా మిగిలిపోతారు. కబ్జా కోరులను బాయ్ కాట్ చేయాలి...దేవాలయ అస్తులు ద్వంసం చేసినోళ్లని బాయ్ కాట్ చేయాలి..

మిగతా 2లో...

## వైసీపీ నాయకులు పచ్చి మోసగాళ్లు..



- తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బుద్దా వెంకన్న
- ఉత్సవాలపై వైసీపీ నేతల కుట్రను బహిర్గతం చేసిన బుద్దా వెంకన్న
- అమరావతిపై ప్రేలాపనలు ఆపాలి బుద్దా వెంకన్న హెచ్చరిక

7లో

# అంతరించిపోతున్న కళలను పరిరక్షించుకుంటూ 'విజయవాడ ఉత్సవ్'





(మొదటిపేజీ తరువాయి)

ప్రజా ప్రతినిధులు, నగర ప్రముఖులు చర్చించారు. అలాగే సలహాలు, సూచనలు కూడా అందించారు. ఈ సమావేశంలో రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ కేక్ కట్ చేయగా ప్రజాప్రతినిధులు, నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్ధార్థ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎన్.టి.ఆర్. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కె.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణ, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతిన బాల కోటయ్య, రాష్ట్ర నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఏపీ బిల్డింగ్ అదర్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, విజయ డెయిరీ చైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయ భాను, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు లతో పాటు తదితరులు పాల్గొన్నారు. ముందుగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ కళలకు, సాంస్కృతిక రంగానికి రాజధాని విజయవాడ నగరం, విజయవాడ నగరానికి విజయవాడ ఉత్సవ్ తో ఆ పునర్వైభవం తీసుకువచ్చే విధంగా అందరితో కలిసి కృషి చేస్తామన్నారు. వైసీపీ నాయకులు కుళ్లు రాజకీయాలు చేస్తున్నారని, అవి ఏమీ చేయలేవన్నారు., బెజవాడ ఖ్యాతిని ఖండఖండాలకు తెలియజేసేలా విజయవాడ ఉత్సవ్ ను నిర్వహిస్తామన్నారు. ఈ ఫెస్టివల్ నిర్వహిస్తే నగరంలో వ్యాపార వర్గాలు బాగుంటాయని,మనీ సర్క్యులేట్ అవుతుందన్నారు. విజయవాడ నగర ప్రముఖులతో కలిసి సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ నెలకొల్పినట్లు తెలిపారు. అందులో తాను కూడా ఒక సలహా సంఘ సభ్యుణ్ని అని చెప్పారు.. ఇందుకోసం అందరూ సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. అందరూ అన్ని కమిటీలో వుండి ఈ భారీ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కృషి చేయాలని కోరారు. సమయం తక్కువగా వున్నప్పటికీ కలిసికట్టుగా వుండి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.. ప్రతి ఏడాది ఉమ్మడి కృష్ణాజిల్లాలో రెండు ఫెస్టివల్ జరగాలన్నారు బందరులో బీచ్ ఫెస్టివల్, విజయవాడ లో విజయవాడ ఉత్సవ్ అన్నారు. దసరా ఉత్సవాల్లోనే కాకుండా సాధారణ రోజుల్లో వేలాది మంది భక్తులు వస్తున్నారు, అమ్మవారి భక్తులకు.. విజయవాడ నగరం ప్రాముఖ్యత, కళల రాజధాని, సాంస్కృతిక రాజధాని గురించి చిన్న పిల్లల నుంచి పెద్దల వరకు వినోదాన్ని, ఆధ్యాత్మికత పెంచేలా కార్యక్రమాలు చేపడుతామని ఎంపీ శివనాథ్ అన్నారు. గొల్లపూడిలో విజయవాడ ఎక్స్ పో, తుమ్మలపల్లి కళాక్షేత్రం, పున్నమి ఘాట్, సంగీత కళాశాలలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి ఆలయ అధికారులు, వేద పండితుల సలహాలు, సూచనలు తీసుకున్నట్లు తెలిపారు. మైసూర్ తరహాలో విజయవాడ ఉత్సవ్ ను నిర్వహించే విధంగా, విజయవాడ నగరాన్ని దీపకాంతులతో నింపనున్నట్లు చెప్పారు. ఈ ఉత్సవాలకు భారత వైస్ ప్రెసిడెంట్ సి.పి రాధకృష్ణన్‌ను పిలవాలనుకుంటున్నట్లు తెలిపారు. రోజ అంతరించిపోతున్న కళలతో పాటు, నిర్వీర్యంగా ఉన్న కళలను జీవం తీసుకొస్తామన్నారు, లోకల్ టాలెంట్ కు ప్రాధాన్యం ఇస్తామన్నారు.. ఎగ్జిబిషన్ టిక్కెట్ అందరికీ అందుబా టులో 30 రూపాయలు పెడుతున్నట్లు తెలిపారు., గొల్లపూడిలో దేవాదాయ శాఖ స్థలంలో నిర్వహించనున్న ఎగ్జిబిషన్ కు 56 రోజులకు 45 లక్షలు, రైతులకు 15 లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ విజయవాడ నగరాన్ని పర్యాటకంగా తీర్చిదిద్దేందుకు ఈ ఉత్సవా లు దోహదపడతాయన్నారు. ఈ ఏడాది మొదలు పెట్టిన ఈ చిన్న ప్రయత్నంతో విజయవాడ వైభవాన్ని ప్రపంచానికి విస్తరించేలా చేస్తామన్నారు. మైసూర్ తరహాలో విజయవాడ ఫెస్ట్ నిర్వహిస్తానన్నారు. ఈ జిల్లాకు ఇన్చార్జ్ మంత్రిగా ఉన్న సమయంలో తనకు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం కల్పించడం సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ ఫెస్టివల్ విజయవంతం చేసేందుకు అన్ని విధాలుగా సహకారం అందిస్తాన్నారు. మంత్రి పార్థసారథి మాట్లాడుతూ విజయవాడ ప్రాశస్త్యాన్ని ప్రపంచానికి చాటేలా ఈ వేడుకలు నిర్వహిస్తుండటం సంతోషకరమన్నారు.తెలుగు ప్రజలు, ముఖ్యంగా ఎన్టీఆర్, కృష్ణ జిల్లా ప్రజలు అంతట ఉన్నారన్నారు.దేశ వ్యాప్తంగా విజయవాడ కనక దుర్గమ్మకి పేరుందనీ, ఆంధ్ర రాష్ట్రాన్ని దేశంలో మొదటి స్థానంలో నిలిపేందుకు చంద్రబాబు పని చేస్తున్నారన్నారు.ప్రపంచ స్థాయి నగరాలతో అమరావతిని అభివృద్ధి చేసేలా చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారనీ వెల్లడించారు. విజయవాడ ఉత్సవాల్లో అందర్నీ భాగస్వామ్యం చేయాలని సూచించారు. పర్యాటకులు, భక్తులు సేద తీరటానికి విజయవాడ అనువైన ప్రాంతంగా వుంటుందన్నారు. చారిత్రకంగా, పర్యాటకంగా కొండపల్లి అద్భుతమైన ప్రదేశమని తెలిపారు. విజయవాడ ఉత్సవ్ కి సంబంధించి ప్రజలు తిరస్కరించిన కొంతమంది నేతలు కోడిగుడ్డికి ఈకలు పీకినట్లు కొందరు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. విజయవాడ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్పే ఈ విజయవాడ ఉత్సవ్ ఫెస్టివల్ ను దిగ్విజయం చేస్తామన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ ను అడ్డుకోవటం ఎవరి వల్ల సాధ్యం కాదన్నారు. కనకదుర్గమ్మ, వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు వున్నాయన్నారు. పర్యాటకంగా విజయవాడ నగరం అభివృద్ధి చేసేందుకు చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక వైసీపీ నాయకులు అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారని, ప్రజలు వాటిని నమ్మే పరిస్థితిలో లేరని, ప్రజలకు అన్ని వాస్తవాలు తెలుసునన్నారు. ఈ విజయవాడ ఉత్సవ్ విజయవంతం అయ్యేందుకు తన వంతు సహకారం అందిస్తాని తెలిపారు. టీడీపీ నేత వర్ల రామయ్య మాట్లాడుతూ వైసీపీ 5 ఏళ్ల అరాచక పాలన జనాలు చూశారనీ, ఈ పాలన వద్దని.. గట్టి తీర్పు ఇచ్చి కూటమిని గెలిపించారన్నారు.వైసీపీ అరాచకం నుంచి ప్రజల్లో గొప్ప ఆలోచన పుట్టి.. ప్రజారంజకగా పాలన ఇచ్చే ప్రభుత్వం వచ్చిందన్నారు. సినీ రంగానికి, వారి ఫంక్షన్ కు కేర్ ఆఫ్ అడ్రెస్స్ గా విజయవాడ ఉండేదీ, రానురాను ఆ సంస్కృతి తగ్గిపోయిందన్నారు. వైసీపీ పాలన వల్ల నగర ప్రజలు బయటకు రావడలోదనీ, ఈ ఉత్సవాల ద్వారా వారిని బయటకు రప్పించేలా చూడాలని సూచించారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ తాతయ్య, కాగిత కృష్ణ ప్రసాద్, వర్ల కుమార్ రాజా, ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న మాట్లాడుతూ విజయవాడ ఉత్సవ్ ఫెస్టివల్ కు ప్రజల నుంచి మంచి స్పందన వస్తుందన్నారు. రాష్ట్రం దేశం నలుమూలల నుంచి జనం వచ్చేలా సకల ఏర్పాట్లు చేయటంతో పాటు, విజయవాడ చరిత్రలో ఈ వేడుకలు చిరస్థాయిగా ఉండేలా నిర్వహణ ఏర్పాట్లు జరగటం ఎంతో ఆనందంగా వుందన్నారు. విజయవాడను దసరా సంబరాలకు దక్షిణ భారత సాంస్కృతిక రాజధానిగా గుర్తింపు వచ్చేలా చేయడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమన్నారు. విజయవాడ నగరమంతా భక్తి, సంస్కృతి, పర్యాటకం, వినోదాల సంగమంగా మారి, ప్రపంచంలోనే అతిపెద్ద కార్నివాల్ జరుపుకోడానికి సన్నద్ధమవుతోందన్నారు. గొల్లపూడిలోని మైదానంలో 45 రోజుల పాటు ఎగ్జిబిషన్ నిర్వహించబడుతుం దన్నారు. ఇందులో ఇండస్ట్రియల్, అగ్రికల్చర్ ఎక్స్పోలు సెమినార్లు, స్టాల్లు, రైడ్లు, ఇన్నోవేషన్ ప్రదర్శనలు ఉంటాయన్నారు. ఆంధ్రప్రదేశ్ సాంప్రదాయ వారసత్వాన్ని ప్రతిబింబించే 'విజయవాడ ఉత్సవ్' ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు ఎమ్.ఎస్.బేగ్, బొప్పన భవకుమార్, ముమ్మనేని ప్రసాద్ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర ప్రముఖులు పాల్గొన్నారు.

# భూ కబ్జా దారులు, భూ బకాసురులను బాయ్ కాట్ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)




వీధి రౌడీలు,గూండాయిజం చేసిన వాళ్లందర్నీ బాయ్ చేయాలని ఎంపీ కేశినేని శివనాథ్ అన్నారు.. ప్రజలు స్వాగతిస్తున్న విజయవాడ ఉత్సవ్ ను బాయ్ కాట్ చేయాలంటున్న ఆ భూ కబ్జా దారులు, భూ బకాసురులకు ప్రజలే బుద్ది చెబుతారన్నారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్లో మంగళవారం విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం జరిగింది.ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ కేశినేని శివనాథ్ మీడియాతో మాట్లాడారు. ఆధ్యాత్మికంగా చేయాలని తలపెట్టిన విజయవాడ ఉత్సవ్ పై, తనపై వైసీపీకి చెందిన ముగ్గురు వ్యక్తులు లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని ఓ ప్రశ్నకు సమాధానం తెలిపారు. ఆ ముగ్గురిలో ఒక వ్యక్తి వల్ల 130 దేవాలయాలు ధ్వంసం జరిగిటంతోపాటు, అమ్మవారి విగ్రహాలు చోరి గురి కావటం జరిగిందని గుర్తు చేశారు. దేవాలయాల ఆస్తులు కబ్జా అయ్యాయని, అలాంటి చరిత్ర హీనుడికి విజయవాడ ఉత్సవ్ పై మాట్లాడే అర్హత లేదన్నారు. ఇక రెండో వ్యక్తి వాళ్ల కుటుంబం విజయవాడ లో కబ్జా చేయని వీధి లేదన్నారు. వుంటున్న ఇంటి తో పాటు పక్కన వున్న స్కూల్ ను ఆక్రమించుకున్నాడన్నారు.కబ్జాలు, రౌడీయిజం చేసే ఆ రెండో వ్యక్తి అవాస్తవాలు మాట్లాడటం తప్ప రాజకీయ పరిజ్ఞానం ఏ మాత్రం లేదన్నారు. అలాగే మూడో వ్యక్తి బందర్ లో వుంటాడు. ఈ వ్యక్తికి 2007 లో దేవాలయల భూములను కొట్టేసిన ఘన చరిత్ర వుంది. వీళ్లు మాట్లాడే అవాస్తవ ఆరోపణలకు తాము కాదు, ప్రజలే సమాధానం ఇస్తారన్నారు. తాము విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాన్ని ప్రజా ఆకాంక్షల మేరకు, ప్రజా అవసరాలకోసం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దసరా సందర్భంగా అమ్మవారి దర్శనం కోసం విచ్చేసే భక్తులకు సౌకర్యాలు కల్పిస్తూ ఈ ఉత్సవ్ చేస్తున్నట్లు చెప్పారు. కబ్జాలు, ఖూనీ కోరులు మాట్లాడే మాటలు, అవాస్తవ ఆరోపణలు పట్టించుకోనక్కర్లేదన్నారు. బ్లూ మీడియా పత్రిక తమ పేర్లు ప్రస్తావించకుండా వార్తలు ప్రచురిస్తుంది. గతంలో అవాస్తవాలు రాసినందుకు ఆ పత్రిక పై విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పరువు నష్టం దావా వేయటం జరిగిందని. తన పేరు రాస్తే పరువు నష్టం దావా వేయటానికి సిద్ధంగా వున్నట్లు స్పష్టం చేశారు. దసరా సందర్భంగా విజయవాడకి లక్షలాది మంది ప్రజలు, భక్తులు, పర్యాటకులు వస్తారని ఈ సమయంలో నిర్వహించే విజయవాడ ఉత్సవ్ వల్ల వేలాది మంది చిరు వ్యాపారులు ఎంతో ఉపయోగం వుంటుందన్నారు. విజయవాడ ఉత్సవ్ కార్యక్రమాలు తమ్ములపల్లి కళాక్షేత్రం, పున్నమి ఘాట్, ఘంటసాల సంగీత కళాశాలలో మాత్రమే జరుగుతాయని, గొల్లపూడి లో విజయవాడ ఎక్స్-పో అది వేరన్నారు. విజయవాడ ఉత్సవ్ సెప్టెంబర్ 22 నుంచి అక్టోబర్ 2 వరకు జరుగుతాయని, గొల్లపూడిలో ఏర్పాటు చేసే విజయవాడ ఎక్స్-పో తర్వాత కూడా వుంటుందన్నారు. విజయవాడ ఉత్సవ్ లో ఎక్కడా సినిమా పాటలు వుండవన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



-అగ్నిమాపక పరికరాలు సరిగా పనిచేస్తున్నాయా లేదా పరిశీలించాలన్నారు. గన్నవరం నుండి మురళి రిసార్ట్స్ వరకు రహదారిలో గుంతలు లేకుండా సరిచేయాలన్నారు. ప్రముఖుల రాకపోకలకు, వాహన శ్రేణికి ఎలాంటి అంతరాయ ము లేకుండా అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేయాలన్నారు. ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాల న్నారు. జాతీయ రహదారిలో గాని, ప్రముఖులు పర్యటించే ప్రాంతంలో వీధి దీపాలు వెలిగేలా చూడాలన్నారు. కార్యక్రమం ప్రారంభమైనప్పటి నుండి ముగిసే వరకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. అంతర్జాలం సరఫరా, పబ్లిక్ అడ్రస్ సిస్టం సజావుగా పనిచేసేలా పర్యవేక్షించాలన్నారు. ఆహార పదార్థాలు నాణ్యత ప్రమాణాల మేరకు సరిగా ఉన్నాయా లేదా పరీక్షించాలన్నారు. ప్రముఖులు పర్యటించే ప్రాంతాల్లో ఎక్కడ చెత్తాచెదారం లేకుండా పారిశుధ్యం సజావుగా జరిగేలా చూడాలన్నారు. పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు నిలుపుటకు పక్కగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రముఖుల కోసం గ్రీన్ రూములను, సురక్షిత ఆసుపత్రిని, అంబులెన్సును, రక్తపు గ్రూపులను సిద్ధంగా ఉంచాలన్నారు. ఈ పర్యటనలో కలెక్టర్,ఎస్పీ వెంట ఆప్కాబ్ మాజీ చైర్మన్ టీడీ జనార్దన్, అదనపు ఎస్పీ సత్యనారాయణ, ఎస్ ఎస్ జి అదనపు ఎస్పీ సి హెచ్ మల్లికార్జునరావు, ఉయ్యూరు ఆర్డిఓ బివిఎస్ హేలా షారోన్, డిపిఓ జే అరుణ, ఇన్చార్జ్ డిఎంహెచ్ ఓ డాక్టర్ అంబటి వెంకటరావు, జిల్లా అగ్నిమాపక అధికారి ఏసురత్నం, ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, డి టి ఓ ఎన్ వి ఎస్ శ్రీనివాస్, గన్నవరం డిఎస్పి శ్రీనివాసరావు, ఎస్ ఎస్ జి డి ఎస్ పి చంద్రశేఖర్, తాడిగడప మున్సిపల్ కమిషనర్ ఎస్.కే.నజీర్ పెనమలూరు, గన్నవరం తహసిల్దార్ లు గోపాలకృష్ణ, శివయ్య, విద్యుత్ శాఖ ఈ ఈ సాంబశివరావు, సహాయ ఫుడ్ కంట్రోలర్ గోపాలకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# తాడంకి హైస్కూల్లో కెమిస్ట్రీ ల్యాబ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**పమిడిముక్కల మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన కెమిస్ట్రీ ల్యాబ్ ను పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా మంగళవారం ప్రారంభించారు. పీఎం శ్రీ పథకం కింద కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులు 11 లక్షల రూపాయల వ్యయంతో ఏర్పాటుచేసిన లాబ్ ను ఎమ్మెల్యే ప్రారంభించి, అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యాభివృద్ధికి అనేక పథకాలను ప్రవేశపెట్టి నిధులను మంజూరు చేస్తున్నాయన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగపరచుకొని ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. కూటమి ప్రభుత్వం విద్యార్థుల అభ్యున్నతి కోసం విశేష కృషి చేస్తోందని, అందుకు అనుగుణంగా విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యా వ్యవస్థలో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారన్నారు. పాఠశాలలలో భౌతిక వనరులను సమకూర్చడంతో పాటు విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పిస్తున్నారని పేర్కొన్నారు. ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, షూస్ వంటి వాటితో పాటు తల్లికి వందనం, మధ్యాహ్న భోజనం కూడా అందజేస్తూ తల్లిదండ్రులకు ఆర్థికంగా వెసులుబాటు కల్పిస్తున్నారని, ఈ విషయాలను గుర్తించి తల్లిదండ్రులు కూడా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలలో చేర్చి చదివించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్ రాజాతో పాటు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు యలమంచిలి శివనాగ ప్రసాద్, తెలుగుదేశం పార్టీ నాయకులు జక్కా శ్రీనివాసరావు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు, తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అబ్ కుచ్ సినిమాటిక్ కర్తే హై శీర్షికతో సోనీ ఇండియా సరికొత్త ప్రచారం



**విజయవాడ మేజర్ న్యూస్ :** 'అబ్ కుచ్ సినిమాటిక్ కర్తే హై' అంటూ ఆకట్టుకునే రీతిలో సోనీ ఇండియా కొత్త ప్రచార చిత్రాన్ని ఆవిష్కరించింది. ఈ ఆవిష్కరణ సందర్భంగా, సోనీ ఇండియా ఇమేజింగ్ బిజినెస్ హెడ్ ముఖేష్ శ్రీవాస్తవ మాట్లాడుతూ, భారతీయ వివాహాలకు సంబంధించి నిశ్శబ్ద హీరోలకు నివాళి ఇది. వీరు భారతదేశంలో తరతరాలుగా ప్రేమకథలను అందంగా ఒడిసిపట్టిన స్థానిక ఫోటో, వీడియో స్టూడియోలు.. దశాబ్దాలుగా, భారతదేశంలోని చిన్న పట్టణాలలో వివాహ వీడియోగ్రఫీని అదే చేతులతో రూపొందించారు. దానినే తరతరాలుగా అందిస్తున్నారు 'అబ్ కుచ్ సినిమాటిక్ కర్తే హై'తో, దశాబ్దాలుగా ఈ జ్ఞాపకాలకు సంరక్షకులుగా ఉన్న స్టూడియోలను మేము వేడుక జరుపుకుంటున్నాము. నూతన యుగపు కథ చెప్పే తీరును స్వీకరించమని వారిని ఆహ్వానిస్తున్నాము. ఈ ప్రచారం కేవలం సాంకేతికత గురించి కాదు.. ఇది సంప్రదాయాన్ని గౌరవించడం, మార్పును స్వీకరించడం, ప్రతి ప్రేమకథకు దానికి అర్హమైన సినిమా అధ్యాయాన్ని ఇవ్వడం గురించి అని అన్నారు.

## ఓజోన్ పొర పరిరక్షణ ర్యాలీ




**మొవ్వ మేజర్ న్యూస్ :** ప్రపంచ ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకొని మండల కేంద్రమైన మొవ్వ పిఎం శ్రీ, శ్రీ ఎస్ఎంకె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఓజోన్ పొర పరిరక్షణ దినోత్సవం, స్వచ్ఛ పక్వాడ, పొగాకు రహిత పాఠశాల అవగాహన ర్యాలీ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రతిజ్ఞ చేశారు. అనంతరం గ్రామ వీధుల్లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎల్ ఉమాశ్రీ, పలువురు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.




## శేషుకుమార్ ఆధ్వర్యంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు

**గన్నవరం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** గన్నవరం మండలం, దావాజీగూడెం హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న స్పందన మానసిక వికాస కేంద్రంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదినోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్. శేషుకుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా శేషుకుమార్ మాట్లాడుతూ, సత్యకుమార్ ఆరోగ్య రంగంలో వినూత్న మార్పులు తీసుకువచ్చి ప్రజలకు మేలు చేస్తున్నారు. సమాజానికి చేరువైన నాయకుడిగా ఆయన సేవలు ఎనలేనివి అని అన్నారు. హెల్పింగ్ హ్యాండ్స్ సొసైటీ చైర్మన్ సంకాబత్తుల వెంకట్, సెక్రటరీ రజిత వెంకట్ దంపతులు మానసిక దివ్యాంగుల కోసం విద్య, వైద్యం, రవాణా, భోజనం వంటి సదుపాయాలను ఉచితంగా అందిస్తున్నారని ప్రశంసించారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య మాట్లాడుతూ స్పందన ఉచిత సేవలతో దివ్యాంగుల జీవితాల్లో వెలుగు నింపుతోందని అభినందించి, సమాజం ఇలాంటి సేవా సంస్థలకు చేయూతనివ్వాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు, పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు. బీజేపీ నాయకులు నిడమర్తి నాగేశ్వరరావు, మొర్ల మహీధర్, సి. హెచ్. రాజేష్, కొల్లి సురేష్, బాజీ తదితరులు పాల్గొన్నారు.

## చెత్తతో నిండిన మార్గం నుంచి పచ్చదనం నిండిన సుందర రహదారిగా.. యార్లగడ్డ కృషి ఫలితం



**గన్నవరం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** గన్నవరం నియోజకవర్గ అభివృద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు రామవరప్పాడు నుండి గన్నవరం విమానాశ్రయం వరకు ఏయిర్పోర్ట్ కారిడార్ రహదారికి ఇరువైపులా సుందరీకరణ పనులకు నిధులు సాధించారు. ప్రపంచస్థాయి నగరం గా రూపుదిద్దుకోనున్న రాష్ట్ర రాజధాని అమరావతికి వచ్చే పారిశ్రామికవేత్తలు, విదేశీ ప్రముఖులు, వీఐపీలు, వివిఐపీలు గన్నవరం విమానాశ్రయం నుండి ఇదే దారిలో రాకపోకలు సాగించాల్సి ఉంది. ప్రముఖులు సంచరించే ఈ మార్గం వ్యర్థాలతో నిండి దుర్వాసన వెద చల్లుతుండటం సరికాదని, దీన్ని అభివృద్ధి చేయాలని భావించిన యార్లగడ్డ విమానాశ్రయం నుండి రామవరప్పాడు రింగ్ వరకు చెత్త చెదారంతో అధ్వాన్నంగా ఉన్న రహదారి ని అభివృద్ధి చేసి అందంగా తీర్చిదిద్దాలని నిర్ణయించారు. ఈ మేరకు రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి పచ్చదనాన్ని పెంపొందించి, ఆహ్లాదకరంగా మార్చి సుందరీకరణ పనులు చేపట్టేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు. ఈ దశలో వివిధ ప్రభుత్వశాఖలు తమ పరిధి కాదంటూ తప్పించుకోవటంతో ఈ పనులు చేపట్టాలంటూ ప్రభుత్వానికి ప్రతిపాదించిన ఎమ్మెల్యే వెంకట్రావు ఇదే అంశాన్ని గత అసెంబ్లీ సమావేశాల్లో సైతం ప్రస్తావించి నిధులు మంజూరు చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. యార్లగడ్డ విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రహదారి అభివృద్ధి, పచ్చదనం ఏర్పాటు చేయటం, రెండేళ్లపాటు నిర్వహణ నిమిత్తం అమరావతి డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ నుండి రూ.7.98 కోట్లు మంజూరు చేస్తూ టెండర్లు ఆహ్వానించారు. తన విజ్ఞప్తి కి సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ఈ సందర్భంగా యార్లగడ్డ కృతజ్ఞతలు తెలిపారు.




## విప్రో నుంచి మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్

**గుంటూరు మేజర్ న్యూస్ :** విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ హౌస్‌కు చెందిన ప్రముఖ బ్రాండ్ మాక్స్‌క్లీన్ ఫ్లోర్ క్లీనర్, తన తాజా ఆవిష్కరణగా మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్‌ను విడుదల చేసింది. ఇది శాస్త్రీయంగా రూపొందించబడిన క్రిమిసంహారకం. ఇది సాధారణ ఫ్లోర్ క్లీనర్‌లా గచ్చును క్రిమిరహితం చేసి కఠినమైన ధూళి, దుమ్మును తొలగించడమే కాకుండా కీటకాలను కూడా అడ్డుకుంటుంది. ఆకర్షణీయమైన టీవీసీ క్యాంపెయిన్ ద్వారా విడుదలను ప్రకటించిన ఈ ఉత్పత్తి భారతీయుల నివాసాల కోసమే ప్రత్యేకంగా తయారైంది. శుభ్రత, పరిశుభ్రతను ఒకే అనుకూలమైన దశలో కలపడం ద్వారా రోజువారీ గృహ సంరక్షణకు తెలివైన, మరింత సమగ్రమైన విధానాన్ని అందిస్తుంది. మాక్స్‌క్లీన్ తన ప్రత్యేక సహజ నూనెల మిశ్రమంతో సాంప్రదాయంగా శుభ్రపరచడమే కాకుండా, చీమలు, ఈగలు వంటి కీటకాలను కూడా సమర్థవంతంగా తిప్పికొడుతుంది. మాక్స్‌క్లీన్ డ్యూయల్-యాక్షన్ ఫార్ములాతో, వినియోగదారులు ప్రామాణిక సూక్ష్మక్రిమి రక్షణ ప్రయోజనాన్ని పొందుతారు. మాక్స్‌క్లీన్ 2-ఇన్-1 ఫ్లోర్ క్లీనర్ అన్ని ప్రధాన రిటైల్ దుకాణాలు, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లలో వివిధ ప్యాక్ పరిమాణాలలో అందుబాటులో ఉందని విప్రో కన్స్యూమర్ కేర్ అండ్ లైటింగ్ బిజినెస్ డెవలప్‌మెంట్ జీఎం ఉషాసిస్ సాహా తెలిపారు.

## సీగ్రమ్ రాయల్ స్టాగ్ కొత్తబ్రాండ్ అంబాసిడర్లుగా సిద్ధార్థ మల్హోత్ర, బాద్షా, నాగ చైతన్య, పాయల్ధరే




**విజయవాడ మేజర్ న్యూస్ :** సీగ్రమ్ రాయల్ స్టాగ్, తమ శ్రేణిలో లైట్ హౌస్ బ్రాండ్ నాలుగు కొత్త, ఆకర్షణీయమైన వ్యక్తిత్వాలు ప్రవేశం గురించి ప్రకటించింది. సిద్ధార్థ మల్హోత్ర, బాదర్షా, నాగ చైతన్య, పాయల్ ధరే కంపెనీ వారి కొత్తబ్రాండ్ అంబాసిడర్లుగా వ్యవహరిస్తారు. బ్రాండ్ వారసత్వాన్ని ముందుకు తీసుకువెళ్లడానికి ఇప్పుడు వీరు రోహిత్ శర్మ, జస్ప్రీత్ బుమ్రా, సూర్య కుమార్ యాదవ్‌లతో చేరుతారు. కలిసికట్టుగా, వారు భారతదేశంలో అత్యంత ప్రసిద్ధి చెందిన క్రికెట్, సినిమా, సంగీతం, గేమింగ్ అభిరుచులను ప్రతిబింబించడమే కాకుండా, రాయల్ స్టాగ్.. గొప్పగా జీవించండి (లివ్ ఇట్ లార్జ్) విధానాన్ని నిర్వచించే సాహసవంతమైన స్ఫూర్తి, ధైర్యంగా తీసుకునే నిర్ణయాలు, లోపాలు లేని లక్ష్యాన్ని సూచిస్తారు.

## మార్కెట్లోకి రాయల్ స్టాగ్ బారెల్ సెలక్ట్ ప్రీమియర్ విస్కీ




**విజయవాడ మేజర్ న్యూస్ :** పెర్నాడ్ రికార్డ్ ఇండియా తమ కొత్త ఉత్పత్తి రాయల్ స్టాగ్ బారెల్ సెలక్ట్ ప్రీమియర్ విస్కీ ప్రారంభోత్స వాన్ని ప్రకటిస్తోంది. ప్రతి సిప్ లో విలక్షణత, స్ట్రాంగ్ రుచిని కోరుకునే కొంతమం ది కోసం రూపొందించబ డిన ఈ కొత్త వ్యక్తీకరణ అనేది బ్రాండ్ శ్రేష్టత కోసం చేస్తున్న నిరంతర ప్రయత్నం, భారతదేశపు విస్కీలో ఆవిష్కరణకు బ్రాండ్ నిబద్ధతకు ఒక రుజువుగా నిలిచింది. కొత్త ఉత్పత్తి పొడవు, నాజూకైన బాటిల్లో లభిస్తోంది. ఇది శ్రేణిలోనే మొదటిసారి ప్రీమియం క్లియర్-ఆన్-క్లియర్ లేబుల్ తో కలపబడిన సొగసుదనం వెల్లడిస్తుంది. మాస్టర్ బ్లెండర్ కెవిన్ బామ్ ఫోర్త్ తో మద్దతు చేయబడిన, కొత్త విస్కీ నైపుణ్యం, ప్రామాణికతను సూచిస్తోంది. ట్రిపుల్ సెలక్ట్ ప్రామిస్ యొక్క హామీతో రూపొందించబడిన, రాయల్ స్టాగ్ బారెల్ సెలక్ట్ ప్రీమియర్ విస్కీ మూడు ఉన్నతమైన ఉత్పత్తి గుణాలను కలిపింది. సెలక్ట్ ఇండియన్ గ్రెయిన్ స్పిరిట్స్, సెలక్ట్అమెరికన్ ఓక్ బారెల్స్ లో పరిణితి చెందిన సెలక్ట్ స్కాచ్ మాల్ట్స్.. ఫలితంగా నైపుణ్యం, నాణ్యతల ఉన్నతమైన ప్రమాణాలను సూచించే ద్రవం.. నాణ్యతను గ్రహించే కేవలం కొంతమంది కోసం సాటిలేని మిశ్రమం సృష్టించడానికి బ్రాండ్ వారి నిబద్ధతకు రుజువుగా నిలుస్తుంది.

# టీడీపీ నేతల ఆరోపణలపై సిట్టింగ్ జడ్జి లేదా సీబీఐ విచారణకు సిద్ధం

**తప్పు చేసినట్లు తేలితే జైల్లో పెట్టండి.**

**అధికార పార్టీ నేతలకు స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చిన కృష్ణా జిల్లా వైసీపీ అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని)**

**మీడియాతో మాట్లాడిన వైయస్సార్సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని).**

**దేవుడి భూముల ఆక్రమణ ఆరోపణలు ఆవాస్తవం అన్నారు. తనని అవినీతిపరుడిగా చిత్రీకరించడానికి విశ్వప్రయత్నాలు చేస్తున్నారన్నారు.**

**టీడీపీ నేతలు చేస్తున్న ఆరోపణలపై ఏ విచారణకైనా సిద్ధం అన్నారు..**



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** తాను దేవుడి భూములు కొట్టేశానంటూ తెలుగుదేశం పార్టీ నేతలు చేస్తున్న ఆరోపణలపై వైయస్సార్సీపీ కృష్ణా జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి పేర్ని నాని ఖండించారు. నగరంలో మీడియాతో మాట్లాడుతూ గొల్లపూడి దేవుడి భూముల్లో అధికార పార్టీ నేతల అవినీతి బాగోతాన్ని బయటపెట్టానన్న దుగ్ధతో తనపై ఆరోపణలు చేస్తున్నారని ఆయన తేల్చి చెప్పారు. తనపై వచ్చిన ఆరోపణల మీద సిట్టింగ్ జడ్జ్ లేదా సీబీఐ విచారణ కు తాను సిద్ధమని సవాల్ విసిరారు. రాష్ట్రంలో డీజిల్ మాఫియా సహా పలు అక్రమాలకు మంత్రి కొల్లు రవీంద్ర కేంద్ర బిందువని ఆయన చేస్తున్న అక్రమాలను ఆధారాలతో సహా మీడియాకు వివరించారు. ఇంకా ఆయన ఏమన్నారంటే అన్ని అనుమతులతో కొనుగోలు చేసిన ఆస్తి అన్నారు. మాచవరం బైపాస్ రోడ్డులో దేవుడి ఆస్తిని లింగం ఆనంద్ అనే బినామీ పేరుతో దోచుకున్నానని ఆరోపించారు. అదే విధంగా 2005లో నా భార్య పేరు మీద 500 గజాలు, ఆమె తండ్రి పేరు మీద మరో 500 గజాలు దేవుడి ఆస్తి దోచుకున్నానని ఆరోపించారు. కనీస సాక్ష్యాధారాలు కూడా పరిశీలించకుండా నా మీద విషం చిమ్మారు. మాచవరంలో విశ్వేశ్వరస్వామి వారికి 7.50 ఎకరాలు, దానికి ఆనుకుని శ్రీరంగనాయకస్వామి వారి ఆస్తి సుమారు 8 ఎకరాలు ఉంటాయి. నేను ఈ ఆస్తి కొట్టేశానని బందరులో రాజ్యాంగేతర శక్తిగా వ్యవహరిస్తున్న వ్యక్తి మాట్లాడారు. బందరులో విశ్వేశ్వరస్వామి వారికి 7.50 ఎకరాల భూమి ఉంటే అందులో 3 ఎకరాలు పై ఒకటి, 50 సెంట్లు పై మరొకటి మొత్తం రెండు కేసులు నమోదు కావడంతో ఈ వివాదం కోర్టులో ఉంది.అప్పటి ఎండోమెంట్స్ అధికారులు ఆక్రమణలు, కోర్టు కేసులు వల్ల ఈ భూమి వేలం వేస్తున్నామని చెప్పారు. ఆ సందర్భంలో విశ్వేశ్వరస్వామికి చెందిన 7 ఎకరాల భూమి వేలం వేస్తే అందులో దాదాపు వంద మంది వరకు పాల్గొన్నారు. ఈ వేలంలో సూర్య అండ్ సన్స్ బాబు తరపున పంచకర్ల రమేష్, రమణి, మిరియాల కుటుంబీ కులు పాడుకున్నారు. మరోవైపు 2006లో రంగనాయకస్వామి భూమి కూడా బహిరంగ వేలానికి వస్తే ఈ వేలం పాటను అప్పటి దేవాదాయశాఖ ఆర్జేసీ ఈ వేలంలో లింగం రమణమూర్తి రెండు ఎకరాలు, గూడూరుకి చెందిన సంగా మధుసూదనరావు అండ్ పార్టీ మరో 2 ఎకరాలు, మేకల సుబ్బారావు కుటుంబం 1.33 ఎకరాలు పాడుకున్నారు. దేవాదాయ శాఖలో మిగిలిన అధికార్లు ఇప్పటికీ శాఖలో ఉన్నారు. 2006లో ఈ వేలం జరిగితే 2011లో సేల్ కన్ఫర్మేషన్ వచ్చిన తర్వాత వేలం పాడుకున్న మూడు పార్టీల వారందరూ రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఇది వాస్తవం కాగా... షాడో మంత్రి ప్రెస్ మీట్ లో దేవుడు ఆస్తులు కొట్టేశారని ఆరోపిస్తూ... నా భార్య, మామయ్య పేరుతో డాక్యుమెంట్లు చూపించారు. వాస్తవానికి ఆ దేవాదాయ భూములు 2006లో వేలం వేయగా... 2011లో సేల్ కన్ఫర్మేషన్ తర్వాత మూడు పార్టీలు రిజిస్ట్రేషన్ చేసుకుంటే వారి దగ్గర నుంచి 2022లో మేం ఇద్దరి పేరు మీద 1000 గజాలు కొనుగోలు చేశాం. మేం సక్రమంగా అన్ని అనుమతులుతో కొనుక్కుంటే కూడా దొచుకున్నామని అడ్డగోలుగా మాట్లాడుతున్నారు.

**నా మీద అవినీతి ముద్రకు విశ్వప్రయత్నాలు...**

2024లో మచిలీపట్నంలో మేం ఓడిపోయిన వెంటనే కొల్లు రవీంద్ర అనుంగ అనుచరుడు బాలాజీ, గోపీచంద్ సన్నిహితుడు దిలీప్ ఇద్దరూ రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నా కుటుంబ సభ్యులు, బంధువులతో పాటు నాతో రాజకీయంగా ఉంటున్న 70 సహచరుల ఆస్తుల డాక్యుమెంట్లను తీసుకున్నారు. అదే విధంగా 2024లో నా ఐటీ రిటర్న్లు కూడా తీసుకున్నారు. వీటన్నింటినీ ఢిల్లీ తీసుకుని వెళ్లి ఓ ఎంపీ సహాయంతో అక్కడ ఆదాయపుపన్నుశాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేశారు. ఈడీకి కూడా దిలీప్ అనే వ్యక్తితో పిటిషన్ పెట్టించారు. పేర్ని నాని అనే నన్ను అవినీతిపరుడిగా చిత్రీకరించి జైల్లో వేయాలన్న కాంక్షతోనే ఈ మొత్తం తతంగాన్ని నడిపించారు. విజిలెన్స్ అధికారులు కూడా విచారణ చేశారు. ఇన్ని విచారణలు నా మీద, నా కుటుంబ సభ్యుల మీద, నా తో కలిసి తిరిగిన వారి మీద చేసినా ఏం దొరక్కపోవడంతో ఇప్పుడు నేను దేవుడి ఆస్తిని దోచుకున్నానని కొత్తగా ఆరోపణలకు దిగారు. ఎన్నికలు అయిన వెంటనే ఎందుకు మాట్లాడలేదు అంటే... దానికి చాలా పెద్ద కారణం ఉంది.

**మీ అక్రమాలు బయటపెట్టడంతో ఉలికిపాటు.**

గొల్లపూడిలో 40 ఎకరాలు దేవుడి ఆస్తి వేలానికి సంబంధించి మీ తప్పుడు ఆలోచనలు బట్టబయలు చేశానన్న దుగ్ధతో నా మీద తిరిగి ఆరోపణలకు దిగారు. 2017లోనే తెలుగుదేశం నాయకులు ఈ భూమిపై కన్నేసి వాటిని కనకదుర్గమ్మకు దత్తత ఇచ్చారు. విజయవాడ వేదికగా దుర్గగుడి ఈవో ద్వారా ఈ భూములను కాజేయాలన్న దురాలోచనతోనే ఈ పథకం వేశారు. ఈ గుడి అత్యంత దుర్భరస్థితిలో ఉంది.మరికొంతమంది వస్తు రూపేణా సాయం చేశారు. ఆ విధంగా ఆలయ నిర్మాణం కూడా పూర్తైంది. మరలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.400 కోట్ల ఖరీదు చేసే దేవుడి భూమిని ఇప్పుడు 99 ఏళ్ల లీజుకు కలెక్టర్ లక్ష్మీషా కేటాయించారు. ఇప్పటివరకు 3-4 కోట్ల విలువ చేసే మట్టితో దేవుడి భూమిని మెరక చేశారు. దీనిపై దేవుడి ఆస్తిని కాపాడాలంటూ ఎండోమెండ్ కమిషన్ జిల్లా కలెక్టర్ కి లేఖ రాశారు. దేవుడికి ఆదాయం వస్తుంది కదా అంటున్నారు. ఏ రూపంలో ఆదాయం వస్తుందని అడుగుతున్నాం. పేకాట క్లబ్బులా, మాంసం, మద్యం దుకాణాలు పెడుతున్నారా? 2025లో చంద్రబాబు నాయుడు దేవాదాయశాఖ ద్వారా ఇచ్చిన ఆదేశాల్లో విద్య, వైద్యం, ప్రజల ఆరోగ్యం కోసం ఉచితంగా సేవలు చేసే వాళ్లకు నామినేషన్ విధానంలో ఉచితంగా దేవుడి ఆస్తులు ఇవ్వొచ్చని చెప్పారు. మరి ఎండోమెంట్ కమిషనర్ కి జీవోలు, చట్టాలు, హైకోర్టు తీర్పులు పట్టవా? అన్నారు. ఎండోమెంట్ చట్టం ప్రకారం దేవుడి ఆస్తులను వేలం ద్వారా తప్ప నామినేషన్ విధానంలో ఇవ్వకూడదని స్పష్టం చేస్తోంది. అవన్నీ తుంగలో తొక్కారన్నారు. 56 రోజుల్లో సుమారు రూ.4 కోట్లు ఖర్చు పెట్టారంటే మీకు ఎంత ఆదాయం వస్తుంది. ఏం చేస్తే వస్తుంది. హిందూ దేవాలయాల ఆస్తిని, ఉద్యోగాలను అన్యమతస్థులకు ఇవ్వకూడదు అని నిబంధన ఉంది. అలాంటప్పుడు నాన్ వెజ్ రెస్టారెంట్లకు, బార్ షాపులకు ఇవ్వొచ్చా? ఉత్సవాల పేరుతో మీరు 30 ఎకరాల దేవుడి భూమిలో 3-4 అడుగుల మేర కప్పిన మట్టిని ఎవరు తొలగిస్తారు? అది మరలా వ్యవసాయానికి పనికి వస్తుందా? అంటే భవిష్యత్తులో కూడా మీరు తప్ప మరొకరు కౌలుకు తీసుకునే వీలు లేదు. ప్రభుత్వ అండదండలు ఉంటే తప్ప అది సాధ్యం కాదు. ముందు మీరు వేసుకున్న ప్రణాళిక ప్రకారం ఏడాదికి 500 చొప్పున 99 ఏళ్లకు లీజుకు తీసుకోవాలనుకున్నారు. 56 రోజులకే 45 లక్షలు వస్తే మిగిలిన రోజులకి ఇంకా ఎక్కువ ఆదాయం వస్తుందేమో కదా? ఎందుకు వేలం పెట్టడం లేదు ? బెజవాడ దుర్గమ్మ ఉత్సవాలకు పోటీగా ఇక్కడ ఉత్సవాలా? అని ప్రశ్నించారు. తనపై ఏ విచారణకైనా సిద్ధం అన్నారు. ఆలయ రికార్డులు తనీఖీకి మీరు సిద్ధమా? కేవలం తనని అవినీతి పరుడిగా చిత్రీకరించడానికి 2020 నుంచి ప్రయత్నం చేస్తూనే ఉన్నారన్నారు. తాను బైపాస్ రోడ్డులో వైశ్యుల ఆస్తి ఆక్రమించానని ఆరోపించారు. మరెందుకు తనని జైల్లో వేయడం లేదు అని ప్రశ్నించారు. దేవుడి ఆస్తిని ఆక్రమించుకుంటే తనని అరెస్టు చేయండి. మెడికల్ కాలేజీ, పోర్టుతో పాటు తాను చేసిన అభివృద్ధి కార్యాక్రమాలు మీరు చేశామని చెప్పుకుంటున్నారు. మీరు చెప్పిన దేవాదాయశాఖ భూముల మీద సీబీఐతోనే, హైకోర్టు జడ్జితోనే విచారణ చేయించాలని మీకు ఛాలెంజ్ చేస్తున్నాను. తప్పు చేశానని నిరూపణ అయితే జైల్లో వేయండి అని పేర్ని నాని అన్నారు.



## డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఈగల్ ఐ జీ పి ఆ.కే. రవికృష్ణ ఆదేశాల మేరకు డ్రగ్స్ వద్దు బ్రో అనే కార్యక్రమంలో భాగంగా మంగళవారం కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని ఎస్ ఎస్ ఆర్ డిగ్రీ కళాశాలలో ఈగల్ టీం డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ఏర్పాటు చేశారు. ఈ అవేర్నెస్ ప్రోగ్రాంలో భాగంగా విద్యార్థులకు గంజాయి ఇతర మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. అని తెలియజేశారు. మత్తు పదార్థాలు వాడటం వల్ల శరీరంలో జరిగే మార్పులను,అనారోగ్య సమస్యలు గురించి తెలియజేయడం జరిగింది. సమాజానికి ఎంత నష్టము కలుగుతున్నది తెలియపరచడం జరిగింది. డ్రగ్స్ కలిగియున్న అమ్మిన, కొనీనా,రవాణా చేసిన నేరం అని విద్యార్థులకు బోధించారు. మాదక ద్రవ్యాల గురించి వాటి యొక్క శిక్షలు గురించి వివరించారు. ప్రాంతాల్లో ఏమైనా మాదకద్రవ్యాల గురించి సమాచారం తెలిసినా, ఎక్కడైనా సేవించడం చూసిన ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు తెలియపరచవలసినదిగా కోరుతున్నామన్నారు తెలియపరిచిన వారి యొక్క వివరాలను గోప్యంగా ఉంచారు. ఈ కార్యక్రమంలో బందర్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ కే.ఏ సుబాబు ఉమెన్ పీ ఎస్ ఎస్ ఐ జి రమేష్ బాబు, స్వాతి ఈగల్ టీం, శక్తి టీం, విద్యార్థినీ, విద్యార్థులు సుమారు 200 మంది హాజరయ్యారు.

## బెరాక మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్‌కి లైఫ్ టైం అచీవ్మెంట్ అవార్డు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆపదలో, కష్టాల్లో ఉన్న వారికి "నేనున్నాను" అని భరోసా ఇచ్చే సంస్థ బెరాకా మినిస్ట్రీస్. అన్నార్తులను దీనులను, కష్టాలలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని కంటికి రెప్పలా వారిని ఆదుకుంటున్న ఆపద్బాంధవుడు బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్. సేవ చేయడం కన్నా ఆ సేవలో సంతృప్తి పొందడమే కిరణ్ పాల్ నైజం. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకునే ఆపద్బాంధవుడు బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ అని మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, సీనియర్ న్యాయ వాది లంకిశెట్టి బాలాజీ అన్నారు. బెరాకా మినిస్ట్రీస్ అధినేత కిరణ్ పాల్ కు జర్నలిస్టుల జాతీయ సంఘం నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) న్యూఢిల్లీ వారు జీవిత సాఫల్య పురస్కారాన్ని ప్రధానం చేయడం పట్ల ఆయన అభినందనలు తెలిపారు. ఇటీవల విజయవాడ ఐలాపురం శ్రీరామ ఫంక్షన్ ప్యాలెస్‌లో నిర్వహించిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ (ఇండియా) జాతీయ కార్యవర్గ సమావేశాల్లో కిరణ్ పాల్ ఈ అవార్డును అందుకోవాల్సి ఉంది.ఆ సమయంలో వారు విదేశాల్లో ఉన్న కారణంగా మంగళవారం ఈ ప్రతిష్టాత్మక పురస్కారాన్ని నగరంలోని బెరాకా మినిస్ట్రీస్ కార్యాలయంలో ముఖ్య అతిథి లంకిశెట్టి బాలాజీ చేతుల మీదుగా అందుకున్నారు. కిరణ్ పాల్ ని ఘనంగా సన్మానించి అవార్డు అందజేశారు. బాలాజీ మాట్లాడుతూ నిరంతరం ప్రజాసేవకే పరితపిస్తూ, శ్రమిస్తూ ఆపదలో ఉన్న వారిని ఆదుకుంటున్న అపర భగీరథ, మహనీయుడు కిరణ్ పాల్ సేవలు ఆచరణీయం, ఆదర్శనీయం, అన్నారు. సేవలోనే ఆనందం పొందే కిరణ్ పాల్ లాంటి వ్యక్తులు చాలా అరుదుగా ఉంటారన్నారు. ప్రభుత్వపరంగా సహాయం కోరి ప్రజా ప్రతినిధుల వద్దకు వచ్చిన వారిని సైతం బెరాకా మినిస్ట్రీస్ వైపు మార్గం చూపుతున్నారంటే కిరణ్ పాల్ అందిస్తున్న సేవలే దానికి నిదర్శనం అన్నారు. పురస్కార గ్రహీత కిరణ్ పాల్ మాట్లాడుతూ జర్నలిస్టుల జాతీయ సంఘం ఎన్ యు జె (ఇండియా) న్యూఢిల్లీ వారు ప్రకటించిన ప్రతిష్టాత్మక పురస్కారాన్ని సమాజ హితకరుడు, అభ్యుదయ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ చేతులమీదుగా అందుకోవడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ అవార్డుకు తనను ఎంపిక చేయడం పట్ల ఎన్ యు జె (ఇండియా) అధ్యక్షుడు సురేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి త్రియుగ నారాయణ, ఉపాధ్యక్షుడు బడే ప్రభాకర్, కార్యవర్గ సభ్యుడు సింహాద్రి కృష్ణప్రసాద్ ఇతర సంఘ పెద్దలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలియజేశారు. తాను చేస్తున్న సేవలో సంతృప్తి పొందడమే తనకు నిజమైన అవార్డు అని అన్నారు. లంకిశెట్టి బాలాజీ, బడే ప్రభాకర్ తదితరులు కిరణ్ పాల్ ను ఘనంగా సత్కరించారు.



## నేడువిద్యుత్ సరఫరా నిలిపివేత

**గన్నవరం, మేజర్ న్యూస్ :** విద్యుత్ లైన్లు మరమ్మతు నిమిత్తం గన్నవరం సెక్షన్ పరిధిలో మెయింటినెన్స్ వర్క్ నిమిత్తం సరఫరా నిలిపివేయబడును. బుధవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 02 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీ సి పి డి సి ఎల్ గుణదల కార్యనిర్వాహక ఇంజనీర్ ఇ. రామమూర్తి (ఎఫ్ ఎ సి ) ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ ఉండని ప్రాంతాలు ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా, సొసైటీ పేట, గాంధీ బొమ్మ సెంటర్, గౌడ్ పేట, గవర్నమెంట్ హాస్పటల్ ఏరియా, వీనస్ బజార్, శాంతి థియేటర్ ఏరియా, పాత టీడీపీ ఆఫీస్ తదితర ప్రాంతాలలో సరఫరా నిలిపి వేయబడును. కావున గృహ వినియో దారులు, వ్యవసాయ వినియోగ దారులు, వ్యాపార వినియోగదా రులు, పరిశ్రమ వినియోగదారులు అందరూ సహకరించగలరని వారు కోరారు.

# చట్టాల పట్ల కనీస అవగాహన పెంచుకోండి



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ యోగ సభ, కృష్ణాజిల్లా న్యాయసె వాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం మచిలీపట్నం ఉదయపు నడక మిత్రమండలి ప్రాంగణంలో "న్యాయ విజ్ఞాన సదస్సు" జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా న్యాయసే వాధికారి సంస్థ కార్యదర్శి రామకృష్ణయ్య, మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి రామకృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి పౌరుడు చట్టాల పట్ల కనీస అవగాహన పెంచుకోవాలని అన్నారు. నేడు మారుతున్న కాల పరిస్థితులు కి అనుగుణం గా తల్లిదండ్రుల సంరక్షణ కోసం "వయోవృద్ధుల సంరక్షణ మనోవర్తి చట్టం" అమల్లోకి వచ్చిందని, అతి తక్కువ కాలంలో తల్లితండ్రులను నిర్లక్ష్యం చేసిన పిల్లలపై చట్టప్రకారం తగిన పరిహారం పొందవచ్చని అన్నారు. ఈ పిటీషన్ ఆర్డీఓ కార్యాలయంలో ఏ విధమైన కోర్టు ఫీజు లేకుండా దాఖలు చేయవచ్చని తెలియ పరిచారు. న్యాయ సేవాధికారి సంస్థ ప్రజలకు సత్వరమే న్యాయం అందించడం కోసం నిరంతరం కృషి చేస్తుందని తెలియజేశారు. సెప్టెంబర్ 13న జాతీయ లోక్ అదాలతో జిల్లా వ్యాప్తంగా ఒకే రోజు 16 వేల కేసులు పరిష్కరించినట్లు తెలియజేశారు.

బాలికల సంరక్షణ కోసం పోక్సు చట్టం అమల్లోకి వచ్చిందని తెలియజేశారు. ప్రపంచానికి యోగా తెలియజేసింది భారతదేశం అని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా యోగా ని అంతర్జాతీయ దినం గా పాటించడం భారతదేశానికి గర్వకారణం అని అన్నారు. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ 50 సంవత్సరాలు వయసు దాటిన వారు అనారోగ్యంతో ఉన్నవారు వీలునామాన్ని రాసి రిజిస్ట్రేషన్ చేసినట్లయితే భవిష్యత్తులో కుటుంబ సభ్యుల మధ్య ఏ విధమైన లిటిగేషన్ రాదని తెలియజేశారు. వీలునామా అనేది మనిషి తదనంతరమే అమలులోకి వస్తుందని జీవితంలో చివరిసారిగా రాసిన వీలునామా కే విలువ ఉంటుందని తెలియజేశారు. వీర్నమ నిరూపణ చేయడం కోసం కనీసం ఇద్దరు సాక్షులు ఉండాలని తెలియజేశారు. కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కొన్ని వందల కేసులు పరిష్కరిస్తూ ప్రజల యొక్క మన్ననలు పొందుతుందని బాలాజీ అన్నారు. ఈ కార్యక్రమంలో యోగ సభ గురువులు గురునాథ్ బాబు, చింతయ్య యోగా యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి ప్రసాద్, కోక మహేష్, న్యాయవాది మద్దాల సువర్ణరాజు పలువురు యోగ సభ సభ్యులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్సిపి నుండి టీడీపీలో చేరేందుకు 13 కుటుంబాలు అభ్యర్థన



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామం లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 13 కుటుంబాలు పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై తెలుగుదేశం పార్టీలో చేరడానికి ముందుకు వచ్చామని ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యే కుమార్ రాజాకు వివరించారు. దీనిపై కుమార్ రాజా వారి అభ్యర్థనను పరిశీలించి ఆమోదం కోసం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి పంపనున్నట్లు తెలిపారు. రాష్ట్ర పార్టీ ఆమోదం వచ్చాక వారికి పార్టీ సభ్యత్వం ఇచ్చి పార్టీలో చేర్చుకుంటామని అప్పటివరకు పార్టీకి అనుబంధంగా పనిచేయాలని కోరారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వీరపనేని శివరామ ప్రసాద్, పార్టీ నాయకుడు చింతపల్లి వెంకటేశ్వరరావుల ఆధ్వర్యంలో 13 కుటుంబాలు వారు పార్టీలో చేరేందుకు ముందుకు వచ్చారు. మండల పార్టీ కార్యదర్శి వీరంకి పరుశురాం, పిఎసిఎస్ అధ్యక్షులు ఆచంట కోటేశ్వరరావు, బొద్దపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకరరావు, గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఈడే వాసు, ప్రధాన కార్యదర్శి గద్దం పద్మారావు, పామర్రు నియోజకవర్గ బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఏమినేని వెంకటేశ్వరరావు, నీటి సంఘం అధ్యక్షులు కాట్రగడ్డ రవీంద్రబాబు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు చాగంటి తిమ్మారెడ్డి, చిట్టిబొమ్మ వెంకట శివరావు, జుజ్జువరపు సద్గుణ రావు, గ్రామపంచాయతీ వైస్ ప్రెసిడెంట్ చెన్నుపాటి వాణి తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు





**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి మంజూరైన ఆర్థిక సహాయం చెప్పులను స్థానిక శాసనసభ్యులు కుమార్ రాజా లబ్ధిదారులకు అందజేశారు. మండల పరిధిలోని యాకమూరు గ్రామానికి చెందిన అరిగే జగదీష్‌కు 63,639 రూపాయలు మంజూరు కాగా ఆ చెక్కును లబ్ధిదారుని గృహమునకు వెళ్లి కుటుంబ సభ్యులకు అందించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు చొప్పరపు సుబ్రహ్మణ్యం, స్థానిక పెద్దలు చొప్పరపు సాంబశివ నాయుడు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వల్లురుపాలెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో ఆ గ్రామానికి చెందిన బడుగు గాయత్రి కి 23,400 రూపాయలు, బోలెం వనమలరావు కు 20 వేల రూపాయలు, మరీదు వెంకటేశ్వరరావు కు 16 వేల రూపాయలు, చింతపల్లి మృత్యుంజయరావు కు 13 వేల రూపాయలు, బద్రిరాజుపాలెం గ్రామానికి చెందిన మున్నంగి శ్రీనివాస్ రెడ్డి కి 52,809 రూపాయలు, తోట్లవల్లూరు గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శివశంకర్ కు 31,365 రూపాయలు, చినపులిపాక గ్రామానికి చెందిన మాతంగి వెంకట శివప్రసాద్‌కు 20,524 రూపాయలు, గరికపర్రు గ్రామానికి చెందిన మండద సాయిబాబుకు 52 వేల రూపాయలు, కనకవల్లి గ్రామానికి చెందిన వీరంకి మోహన ప్రవంతికి 20 వేల రూపాయలు వంతున మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే కుమార్ రాజా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వీరపనేని శివరామ ప్రసాద్, రాష్ట్ర వాణిజ్య విభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఒక్కరి కోసం నలుగురు.. మైత్రీ సభ్యుల రక్తదానం



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** బందరు పట్టణంలో పోలీసు కానిస్టేబుల్‌గా పని చేస్తున్న పరసా స్వామికి గుండె సంబంధిత సమస్య తలెత్తడంతో వైద్యుల సూచన మేరకు అత్యవసరంగా ఓపెన్ హార్ట్ సర్జరీ చేయాలని అందుకు నలుగురు రక్తదాతలు అవసరం అని చెప్పడంతో వారి కుటుంబ సభ్యులు మైత్రి ఫౌండేషన్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన మైత్రీ ఫౌండేషన్ కార్యదర్శి దైవపు రాధాకృష్ణ, సభ్యులు గుండు కిరణ్,కొడాలి శివకృష్ణ,గోళ్ళ ఆదిశేషు బయలుదేరి విజయవాడ రమేష్ హాస్పిటల్‌కి వెళ్ళి రక్తదానం చేసి వచ్చారు.ఈ సందర్భంగా రక్తం కావాలని చెప్పగానే బందరు నుండి ఎంతో వ్యయ ప్రయాసలతో సొంతపనులు కూడా మానుకుని మానవత్వం చాటిన మైత్రీ ఫౌండేషన్ బృందానికి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.

## 55 పశువులకు గాలి కుంటు నిరోధక టీకాలు



**మొవ్వ మేజర్ న్యూస్:** పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మొవ్వ ప్రాంతీయ పశు వైద్యశాలలో మంగళవారం 55 పశువులకు గాలికుంటు నిరోధక టీకాలు ఉచితంగా వేయడం జరిగిందని మొవ్వ ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ ఎం.ఎస్.ఏ.దివాకర్ తెలిపారు. ఈ సందర్భంగా వర్షాకాలం సీజన్‌లో పశువులకు గాలి కుంటు వ్యాధి వచ్చే ప్రమాదం ఉందని గాలికుంటు వ్యాధి సోకిన పశువులకు గిట్టల మధ్య నోటిలో పుండ్లు ఏర్పడి సొంగ కార్చడంతో ఆహారాన్ని తీసుకోలేదని తద్వారా పశువు ప్రాణాన్ని కోల్పోయే ప్రమాదం ఉందని, రైతులు ఈ లక్షణాలను గమనించి దగ్గర్లోని పశు వైద్యుని సలహా మేరకు చికిత్స చేయించాలని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు నెలరోజులపాటు పశు వైద్య సిబ్బంది తమ ఇళ్లకే వచ్చి వ్యాధి నిరోధక టీకాలను ఉచితంగా వేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని పశుపోషకులు సద్వినియోగం చేసుకోవాలని సహాయ సంచాలకులు డాక్టర్ దివాకర్ తెలిపారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వారిని పరామర్శించిన ఎమ్మెల్యే



**తోట్లవల్లూరు మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని వల్లూరుపాలెం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటున్న పలువురిని పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా పరామర్శించారు. గ్రామానికి చెందిన యార్లగడ్డ మురలి అనారోగ్య కారణంగా చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకుంటుండగా ఆయన గృహమునకు వెళ్ళి పరామర్శించిన ఎమ్మెల్యే ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన అరవపల్లి మల్లయ్య కూడా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా ఎమ్మెల్యే కుమార్ రాజా ఆయనను కూడా పరామర్శించి ఆరోగ్య పరిస్థితి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమారాజా తో పాటు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వీరపనేని శివరాం ప్రసాద్, రాష్ట్ర వాణిజ్యభాగం ఉపాధ్యక్షులు చింతపల్లి వెంకటేశ్వరరావు లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## తిమ్మన నాంచారమ్మకు నివాళులర్పించిన వైసీపీ నేతలు

**కోడూరు మేజర్ న్యూస్ :** కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని తూర్పు వైపున మాజీ పిఎసిఎస్ మెంబెర్ తిమ్మన శేషగిరిరావు మాతృమూర్తి తిమ్మన నాంచారమ్మ మృతి చెందారు. మంగళవారం నాడు కోడూరు మండల వైఎస్ఆర్సిపి నేతలు నాంచారమ్మ భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. జడ్పిటిసి యాదవ్ రెడ్డి వెంకట సత్యనారాయణ, వైసీపీ మండల కన్వీనర్ పరిశే మాధవరావు,ఎంపీటీసీ సభ్యులు తిమ్మన వెంకట నాంచారయ్య, తిమ్మన శివకుమార్,పూత బోయిన కామేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**రాజబోయన సోమేశ్వరరావు కుటుంబ సభ్యులను పరామర్శించిన వైసీపీ నేతలు**

సోమవారం కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని అంబటి బ్రాహ్మణయ్య కాలనీకి చెందిన రాజబోయిన సోమేశ్వరరావు మరణించడంతో మంగళ వారం సోమేశ్వరరావు కుటుంబ సభ్యులను వైఎస్ఆర్సిపి నేతలు పరామ ర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## శ్రీకొండలమ్మ హుండీ ఆదాయం రు.18,94,187/-



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** వేమవరం గ్రామములో వేంచేసి యున్న శ్రీ కొండల మ్మ అమ్మవారి దేవ స్థానంలోని హుండీల ను మంగళవారం అరుణ, కార్యనిర్వహ ణాధికారి, గ్రేడ్-1, భోగిరెడ్డిపల్లి గ్రూప్ సూపర్వైజర్, మచిలీపట్నం పర్యవేక్షణలో శ్రీ అమ్మ వారి దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు, గుడ్లవల్లేరు పోలీసు సిబ్బంది, వడ్లమన్నాడు ఇండియన్ బ్యాంక్ సిబ్బంది సమక్షమున తెరిచి లెక్కించగా మొత్తం 40 రోజులకు గాను నోట్లు ద్వారా రూ. 17,14,882/-లు, చిల్లర ద్వారా రూ. 1,79,305-00/-లు వెరసి మొత్తము రూ. 18,94,187/-లు, అమ్మవారికి బంగారం అక్షరాల 300 మిలి. గ్రాములు, వెండి 27 గ్రాముల వచ్చియున్నది. సదరు హుండీ లెక్కింపు కార్యక్రమములో దేవస్థానము సిబ్బంది, మచిలీపట్నం, వుయ్యూరు సేవా సమితి, వేమవరం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఆరోగ్య శిబిరాలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్వస్థ్ నారి స్వశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 17 నుండి అక్టోబర్ 2 వరకు మహిళలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. స్థానిక పంచా యతీ కార్యాలయం వద్ద మహిళలకు సంబంధించిన అనేక వ్యాధులకు స్క్రీ నింగ్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఈ కేంద్రాల వద్ద రక్తపోటు, మధు మేహం, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్ వ్యాధులతో పాటు వయోవృద్ధులకు, కిషోర్ బాలికలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తారు. ఈ శిబిరాలలో పోషక అభియాన్, ఆహార విధానాలు, తల్లి బిడ్డల సేవలు, క్షయ వ్యాధికి స్క్రీనింగ్, మానసిక వైద్య సేవలు అందజేస్తారని ఆరోగ్య కార్యకర్తలు తెలియజేశారు. ఆరోగ్యకరమైన మహిళలు బలమైన కుటుంబాల కోసం ఈ శిబిరలను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించిన బి.ఎస్.పి నాయకులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను పి పి పి విధానంతో ప్రై వేటు పరం చేయడాన్ని నిరసిస్తూ బహుజన సమాజ్ పార్టీ నాయకులు తాసిల్దార్ కే నాగ మల్లేశ్వ రరావుకు వినతిపత్రం సమర్పించారు. గురువారం బి.ఎస్.పి అవనిగడ్డ ఇంచార్జ్ మద్దాల బాలయ్య ఆధ్వర్యంలో పలువురు నాయకులు వినతిపత్రాలను అందజేశారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీ లను ప్రైవేటుపరం చేయడం ద్వారా ఎస్సీ, ఎస్టీ మైనార్టీ విద్యార్థులకు తీరని అన్యాయం జరుగుతుందని, పేద విద్యార్థులు డాక్టర్ కావాలన్న ఆశలు కలలుగానే మిగిలిపోతాయని అన్నారు. ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసే విషయాన్ని ఉపసంహరించుకోకపోతే రానున్న రోజుల్లో నిరసన కార్యక్రమాలు చేపడ తామని బాలయ్య హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వంగలపాటి వెంకటే శ్వరరావు, చందోలు జయపాలుడు, కొడాలి దేవా, ఆరేపల్లి సూర్యచంద్ర రావు, గుర్రం గంగాజలం, భత్తుల బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు యిచ్చిన హామీలను ప్రభుత్వం వెంటనే అమలుచేయాలి

## గుడ్లవల్లేరు చేరుకున్న యుటిఎఫ్ రణభేరి బైక్ ర్యాలీ



గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ సెప్టెంబరు 16 : గుడ్లవల్లేరు ప్రజాశక్తి, గుడ్లవల్లేరు ఎన్నికల సమయంలో చంద్రబాబు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆర్థిక విద్యారంగం సమస్యలపై చేపట్టిన రణభేరి జిల్లా బైక్ ర్యాలీ గుడ్లవల్లేరు మండలానికి మంగళవారం సాయంత్రం చేరుకుంది. వీరికి మండల సిఐటియు నాయకులు స్వాగతం పలికారు. తొలుత సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పై అధ్యయనం, పోరాటం కార్యక్రమంలో భాగంగా రణభేరి జిల్లా అంతట జరుగుతుందని అన్నారు. 12వ పిఆర్సి కమిషన్ రాజీనామా చేసి 15 నెలలు గడిచిన మరొకరిని నియమించలేదు అన్నారు. ఈ కాలంలో ఏ ఒక్కరికి డిఏ కూడా ఇవ్వలేదని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు ఈనెల 25వ తేదీన విజయవాడలో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు డివిఎం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.వెంకట్రావు, గౌరవ అధ్యక్షురాలు ఎం ఆరోగ్యం, వరలక్ష్మి, జిల్లా కోశాధికారి పరుచూరి ధనశ్రీ, మండల కన్వీనర్ చందన లక్ష్మి, రమాదేవి, జయలక్ష్మి, ఆంజనేయులు, మోహన్, యూటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఎన్నికల సమయంలో చంద్రబాబు ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. ఆర్థిక విద్యారంగం సమస్యలపై చేపట్టిన రణభేరి జిల్లా బైక్ ర్యాలీ గుడ్లవల్లేరు మండలానికి మంగళవారం సాయంత్రం చేరుకుంది. వీరికి మండల సిఐటియు నాయకులు స్వాగతం పలికారు. తొలుత సెంటర్లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి యుటిఎఫ్ నాయకులు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్య రంగ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సమస్యల పై అధ్యయనం, పోరాటం కార్యక్రమంలో భాగంగా రణభేరి జిల్లా అంతట జరుగుతుందని అన్నారు. 12వ పిఆర్సి కమిషన్ రాజీనామా చేసి 15 నెలలు గడిచిన మరొకరిని నియమించలేదు అన్నారు. ఈ కాలంలో ఏ ఒక్కరికి డిఏ కూడా ఇవ్వలేదని తెలిపారు. ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు ఈనెల 25వ తేదీన విజయవాడలో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షులు డివిఎం రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి కె.వెంకట్రావు, గౌరవ అధ్యక్షురాలు ఎం ఆరోగ్యం, వరలక్ష్మి, జిల్లా కోశాధికారి పరుచూరి ధనశ్రీ, మండల కన్వీనర్ చందన లక్ష్మి, రమాదేవి, జయలక్ష్మి, ఆంజనేయులు, మోహన్, యూటిఎఫ్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రారంభమైన మండల స్థాయి ఆటల పోటీలు

**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా మండల స్థాయి బాలికల ఆటలు పోటీలు ఉత్సాహభరితంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఏర్పాటుచేసిన బాలికల ఆటల పోటీలను పాఠశాల ప్రధానోపాధ్యాయిని కే సుజాత ప్రారంభించారు. బాలికలకు జరిగిన ఈ పోటీలలో కబడ్డీ పోటీలో విజేతగా అవనిగడ్డ ఉన్నత పాఠశాల గెలుపొందిగా కోకో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలలో విజేతలుగా అవనిగడ్డ జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులు గెలుపొందారు. మండల స్థాయిలో సెలెక్ట్ అయిన టీము మచిలీపట్నం డివిజన్ స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొంటారని పి డి లు శ్రీకాంత్ ఉదయ్ కుమార్ ఆంజనేయులు తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో కోడెల వర్ధంతి



**అవనిగడ్డ మేజర్ న్యూస్:** పల్నాటి గడ్డపై, ప్రజల గుండెల్లో కోడెల శాశ్వతంగా చిరస్థాయిగా నిలిచిపోతారని ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు అన్నారు. స్థానిక నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నవ్యాంధ్ర తొలి సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు ఆరవ వర్ధంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కొల్లూరి మాట్లాడుతూ మూడున్నర దశా బ్దాల సుదీర్ఘ రాజకీయ జీవితం ఎన్నో సంక్షో భాలు, సవాళ్లు, పోరాటాలు, విజయాల సమ్మే ళనం కోడెల అని పల్నాటి ప్రజలకు, తెలుగుదేశం పార్టీకి అండగా నిలిచిన మహోన్నత వ్యక్తి డాక్టర్ కోడెల శివప్రసాద రావు అని నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పర్చూరు దుర్గాప్రసాద్, దొప్పలపూడి జగదీష్,మేడికొండ విజయ్, షేక్ బాబావలి, మండలి రామ్మోహన్రావు, బచ్చు మల్లికార్జునరావు, మెగా వత్తు గోపి,నాగిడి రాంబాబు, మెరుగు సోమిరెడ్డి, గాలం శ్రీను, మెరుగు రంగనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ ఆధ్వర్యంలో మంత్రి సత్య కుమార్ పుట్టినరోజు వేడుకలు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి వై సత్య కుమార్ పుట్టినరోజు సంద ర్భంగా స్థానిక బిజెపి నాయకుల ఆధ్వర్యంలో హనుమాన్ చాలీసా పూజలు నిర్వహించి పుట్టినరోజు కేకులను కట్ చేశారు. మం గళవారం మండల పరిధిలోని మోదుమూడి గ్రామంలో మండల బిజెపి అధ్య క్షులు బచ్చు విజయలక్ష్మి ఆధ్వర్యంలో మంత్రికి ఆయురారోగ్యాలతో పాటు అన్ని అడ్డంకులు తొలగాలని హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. బిజెపి సీనియర్ నాయకులు జీవి నగరాయులు ఆధ్వర్యంలో పుట్టినరోజు కేకులు కట్ చేసి మంత్రి సత్య కుమార్ కు శు భాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది అందే శ్రీరామకృష్ణ మూర్తి, గుండా బత్తిన గీతాకృష్ణ, బచ్చు మురలీకృష్ణ,కోలా సాయి మోదుమూడి గ్రామ కార్యకర్తల పాల్గొన్నారు.

## వేరువేరు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**పెదపారుపూడి మేజర్ న్యూస్:** మండల పరిధిలోని యలమర్రు గ్రామంలో సిరిపురపు రమేష్ బాబు ఇటీవల మరణించగా పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. అలాగే అదే గ్రామంలో మండవ నారాయణ రావు మృతి చెందగా ఆ కుటుంబ సభ్యులను కూడా ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మృతి చెందిన వారి చిత్రపటాలకు ఎమ్మెల్యే కుమార్ రాజా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు తెలుగుదేశం పార్టీకి చెందిన పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వెంకన్నను దర్శించుకున్న ఇస్రో సైంటిస్ట్ శ్రీధర్



**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** మండలంలోని డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారిని బెంగుళూరు ఇస్రో సైంటిస్ట్ రాజా వి.ఎల్.ఎన్. శ్రీధర్ మంగళవారం దర్శించుకున్నారు. ఆయ నకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సన్మానించి స్వామివారి చిత్ర పటంతో పాటు లడ్డూ ప్రసాదాలను అందించారు. తొలుత ఆయ న కుటుంబం పేరిట స్వామి వారికి వేద పండితులు ప్రత్యేక పూజలను చేశారు.

# అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ విలువలను దిగజార్చడం కైలేకు తగదు




**పామర్రు మేజర్ న్యూస్:** మాజీ శాసనసభ్యులు కైలే అనిల్ కుమార్ అసత్య ఆరోపణలు చేస్తూ రాజకీయ విలువలను దిగజార్చుతున్నారని జనసేన పార్టీ పామర్రు నియోజకవర్గ ఇన్చార్జ్ తాడిశెట్టి నరేష్ విమర్శించారు. మంగళ వారం పామర్రు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పై అసత్య ఆరోపణలు చేయడం విచారకరమన్నారు. గతంలో ఆయన ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో ఆయన చేసిన అవినీతి పనులన్నీ ఇప్పుడు ఎమ్మెల్యే చేస్తున్నారంటూ బురద చల్లడం ఆయన వివేకానికి నిదర్శనం అన్నారు. ఆయన అవినీతిని గమనించి ప్రజలు ఆయనకు బుద్ధి చెప్పారని, అయినా పద్ధతి మార్చుకోకుండా ఇలాగే ప్రవర్తిస్తే రానున్న కాలంలో ప్రజలు గ్రామాలలోనికి కూడా రానివ్వని పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఇప్పటికైనా ఆయన అసభ్య ప్రేలాపనలు మానుకోవాలని సూచించారు. తూర్పు కృష్ణా డెల్టా ప్రాజెక్టు కమిటీ వైస్ చైర్మన్ వల్లూరుపల్లి గణేష్ మాట్లాడుతూ వర్ల కుమార్ రాజా అనుకోకుండా ఎమ్మెల్యే అయ్యారు అంటూ అనిల్ చేసిన వ్యాఖ్యలను కొట్టిపారేశారు. ఆయన తండ్రి వర్ల రామయ్య గత 30 సంవత్సరాలుగా తెలుగుదేశం పార్టీలో క్రియాశీలకంగా ఉన్నారని, రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబం నుండే కుమార్ రాజా వచ్చారని మర్చిపోవద్దన్నారు. అనుకోకుండా ఎమ్మెల్యే అయింది తమరేనని, బాపులపాడు మండలం నుండి ఎన్నికల ముందు ఇక్కడికి వచ్చి ఎమ్మెల్యే అవటమే కాక నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా దోచుకుతిన్నారని విమర్శించారు. పూర్తి అవినీతిపరుడుగా ముద్ర వేయించుకుని ఓటమి పాలు కావడంతో మతిభ్రమించి తీవ్ర నిరాశతో ఉండి అసభ్యకర వ్యాఖ్యలు చేస్తున్నారని పేర్కొన్నారు. పామర్రు నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక తన అవినీతి అక్రమాలను కప్పిపుచ్చుకునేందుకు వర్ల కుమార్ రాజా పై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, వాటిని నిరూపించాలని సవాల్ చేశారు. దీనిపై తాము చర్చకు సిద్ధంగా ఉన్నామని ఎప్పుడైనా ఎక్కడైనా చర్చకు సిద్ధమంటూ నాయకులు సవాల్ చేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, పార్టీ నాయకులు మూడే శివశంకరరావు, చాట్ల రమేష్, కొసరాజు వెంకటేశ్వరరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ జన్ను శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నాయకులు పచ్చి మోసగాళ్లు..

**తీవ్రస్థాయిలో ధ్వజమెత్తిన బుద్దా వెంకన్న**

**ఉత్సవాలపై వైసీపీ నేతల కుట్రను బహిర్గతం చేసిన బుద్దా వెంకన్న**

**అమరావతిపై ప్రేలాపనలు ఆపాలి : బుద్దా వెంకన్న హెచ్చరిక**



**విజయవాడ మేజర్ న్యూస్:** వైసీపీ నేతలు పచ్చి మోసగాళ్ళు కాబట్టే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని మాజీ ఎమ్మెల్సీ, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. దసరా ఉత్సవాలపై వైసీపీ నాయకులు చేస్తున్న కుట్రలను ఆయన బహిర్గతం చేశారు. అలాగే రాజధాని అమరావతి విషయంలో ప్రేలాపనలు మానుకోవాలని ఆయన హెచ్చరించారు. సొసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్‌లో విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం మంగళవారం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుద్దా వెంకన్న వైసీపీ నాయకులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మీడియాతో మాట్లాడుతూ ఆయన, "పేర్ని నాని తన భార్య పేరు మీద బియ్యం నొక్కేసుకున్నారు. సీఎంగా రాజశేఖర్ రెడ్డి ఉన్నప్పుడు దేవాలయాల భూములను ఆక్రమించుకుని దోపిడీ చేశారు. ఆ విషయాలపై పేర్ని నాని ఒక్కమాట కూడా మాట్లాడటం లేదు" అని ఆరోపించారు. విజయవాడ ఉత్సవాలను అడ్డుకోవడానికే వైసీపీ నేతలు కుట్రలు పన్నుతున్నారని బుద్దా వెంకన్న మండిపడ్డారు. "ఉత్సవాల కోసం గొల్లపూడిలో లీజుకు స్థలాన్ని తీసుకున్నాం. కానీ ఈ విషయాన్ని కూడా వక్రీకరించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. వెల్లంపల్లి శీను మూడు సింహాలు ఎక్కడున్నాయో చెప్పాలి. నీ జాతకం రెడ్‌బుక్‌లో ఉంది. అవినాష్ నీ కబ్జాల జాతకం అంతా ప్రజలకు బహిర్గతం అయింది" అని దుయ్యబట్టారు. రాజధాని అంశంపై వైసీపీ నాయకులు రోజుకో మాట మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు. "ప్రజలు మోసగాళ్లని గుర్తించి వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే ఇచ్చారు. ఇకపై 30 ఏళ్లపాటు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుంది. అమరావతి, గుంటూరు, విజయవాడ కలిపే రాజధానిగా వుంటుంది. ఈ అంశంపై పిచ్చి ప్రేలాపనలు చేస్తే ప్రజలు ఊరుకోరు" అని హెచ్చరించారు. వైసీపీ నాయకులు రాజకీయాలను అడ్డంపెట్టుకుని ప్రజా ఆస్తులను దోచుకున్నారని బుద్దా వెంకన్న ధ్వజమెత్తారు. "పేర్ని నాని సహా ఆ పార్టీ నాయకులు ఒక పథకం ప్రకారం ఉత్సవాలను అడ్డుకోవాలని కుట్ర చేస్తున్నారు. కానీ ప్రజల ఆశీర్వాదం, కనకదుర్గమ్మ అమ్మవారి ఆశీస్సులతో విజయవాడ ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతాయని బుద్దా వెంకన్న స్పష్టం చేశారు.

# గృహస్థాయిలో తడిపొడి వ్యర్థాలపై 100 శాతం అవగాహన చేద్దాం





**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ ఏరియాలో గల ఎస్ డబ్ల్యు బి సి షెడ్‌లో తడి చెత్త పొడి చెత్త సేకరణ పై గుడ్లవల్లేరు గుడివాడ నందివాడ పెదపారుపూడి మండలాలకు సంబంధించిన ఎంపిక కాబడిన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు గృహస్థాయి వ్యర్థాల వర్గీకరణ పై ప్రత్యక్ష శిక్షణ గుడ్లవల్లేరు ఎంపిడిఓ ఎండి ఇమ్రాన్ అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎంటీటీలుగా సేరి కల్వపూడి కార్యదర్శి తోట సుధారాణి, పెదపారుపూడి మండలం జమీదింటకుర్రు పంచాయతీ కార్యదర్శి ఎన్. కృష్ణవేణిలు సిఆర్పి లకు శిక్షణ యిస్తూ గృహస్థాయిలో తడి, పొడి వ్యర్థాలపై 100% అవగాహన కల్పించుట, వ్యర్థాలు విడదీయు అలవాటును అన్ని కుటుంబాలలో కలిగించుట, అమలుపరచుట, తద్వారా చెత్త రహిత గ్రామాలను సాధించుట, వర్మి కంపోస్టుకు తయారీకి అనుకూలమైన వాతావరణము కలిగించుట, విడదీసిన పొడి చెత్తను మండల స్థాయిలోని ఎంఆర్ఎఫ్ లకు పంపించుటకు అవకాశము మెరుగుపరచుట, మహిళల భాగస్వామ్యంతో లక్ష్యసాధన శిక్షణ పొందిన ప్రతి సి ఆర్ పి తనకు కేటాయించిన వెయ్యి కుటుంబాలకు తడి పొడి చెత్తను విడదీయు పద్ధతి నేర్పించి అమలు పరచుట కొరకు కనీసము 20 రోజులు క్షేత్రస్థాయిలో కుటుంబాలతో కలిసి పని చేసినందుకు గాను, వారి కేటాయించిన కుటుంబాల ప్రవర్తనలో మార్పు వచ్చి నూరు శాతం తడి పొడి చెత్తను వేరుచేసి హరిత రాయబారులకు ఇచ్చేవరకు స్వచ్ఛందంగా తమ సేవలను కొనసాగించాల్సి ఉంటుందన్నారు. అక్టోబర్ నెలలో గౌరవ వేతనంగా రూ 5 వేల రూపాయలు, ఫిబ్రవరి 2026 లో మరొక రూ5000 రూపాయలు నగదు ప్రోత్సాహకము వెరసి మొత్తము పదివేల రూపాయలు ఆ సిఆర్పి కి లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎజెవిల్ నరసింహారావు, ఎలీషారావు తదితర కార్యదర్శులు, సిఆర్పీలు పాల్గొన్నారు.



## మండలి వెంకట కృష్ణారావు జయంతి వేడుకలు

**నాగాయలంక సెప్టెంబర్ 16 మేజర్ న్యూస్ :** నాగాయలంక గ్రామంలో మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకల కమిటీ ఆధ్వర్యంలో జరిగిన 44వ రోజు కార్యక్రమంలో భాగంగా ఈరోజు చల్లపల్లి వైస్ ఎంపీపీ టీడీపీ,నాయకులు,మోర్ల,రాంబాబు, పూలమాల వేసి నివాళి అర్పించినారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో స్థానిక మండలి వెంకటకృష్ణ రావు అభిమానులు వారు చేసిన,సేవలను,కొనియాడుతూ,నినాదాలు చెయ్యుచ్చు ర్యాలీగా కోసూరు వారి పాలెం గ్రామంలో మండలి. వెంకట కృష్ణారావు సంస్మరణ సభకు తరలి వెళ్ళినారు.

## తడి చెత్త, పొడి చెత్తలపై ప్రతి కుటుంబానికి అవగాహన కల్పించాలి



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** ప్రతి ఇంటి నుంచీ తడి చెత్త, పొడి చెత్త వేర్వేరుగా అందించేలా సీఆర్పీలు గ్రామాల్లో ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కృష్ణాజిల్లా పంచాయతీ అధికారిణి జె.అరుణకుమారి సూచిం చారు. చల్లపల్లి సంపద తయారీకేంద్రం ఆవరణలో డ్వాక్రా గ్రూపుల నుండీ ఎం పికైన కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు మంగళవారం అవగాహన కార్య క్రమం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న డీపీవో మాట్లాడుతూ, గ్రామాల్లో చెత్త సేకరణ ప్రణాళికాయుతంగా జరగాల్సి ఉందన్నారు. ఈ విధానంపై రిసోర్స్ పర్సన్లకు అవగాహన కల్పించారు. తడి చెత్త, పొడి చెత్త సేకరణ, సంపద తయారీపై పూర్తి అవగాహన కలిగిఉండాలన్నారు. చల్లపల్లి, ఘంట సాల, మచిలీపట్నం, గూడూరు, పెడన, బం టుమిల్లి, కృత్తివెన్ను మండలాల కు చెందిన 65 మంది సీఆర్పీలు శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. డీఎల్పీ వో ఎండి.రజావుల్లా, ఇన్చార్జి ఎండీపీవో అతావుల్లా, డిప్యూటీ ఎండీపీవో ఉమామహేశ్వరరావులు పాల్గొని ప్రసంగించగా, చల్లపల్లి ఈవో పివి. మాధవేంద్రరావు, పెదకరగ్రహారం ఈవో నరసింహారావులు శిక్షణ ఇచ్చారు.

## వరిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన

**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** చల్లపల్లి మండలంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో పుచ్చగడ్డ, మేకవారిపాలెం గ్రామాల్లో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి వరిలో సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పిం చారు. ఈ సందర్భంగా ఏవో కె. మురళీకృష్ణ మాట్లాడుతూ, వరిపంటలో ఆకుముడత పురుగు ఉధృతి గమనించినట్లయితే క్లోరాంట్రనిల్ప్ 80 మిల్లీ మీటర్లు లేదా ఫ్లూబెండమైడ్ 0.50 గ్రాములు ఎకరానికి మొక్క మొత్తం తడి చేలా పిచికారీ చేసుకోవటం ద్వారా పురుగు ఉధృతి అదుపులో ఉంటుందని తెలిపారు. రైతులు అవసరం మేరకు మాత్రమే ఎరువులు, పురుగుమందులు వాడటం ద్వారా పెట్టుబడి ఖర్చులు తగ్గించుకోవచ్చని తెలియచేశారు. కార్య క్రమంలో వీఏఏలు నిహారిక, యువశ్రీ, శ్రీనివాసరావు రైతులు పాల్గొన్నారు.

## ఆలయాల అభివృద్ధికి భక్తుల భూరి విరాళాలు

**గుడ్లవల్లేరు మేజర్ న్యూస్ :** శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి దేవస్థానం ఆలయ అభివృద్ధికి గుడివాడ విశ్వ భారతి ఉపాధ్యాయులు 50708/- రూపాయలు, అడుసుమిల్లి సత్య వరప్రసాద్ 5116/- రూపాయలు, హైదరాబాద్ వాస్తవ్యులు గుదే నట రాజేష్ 5116/-, డాక్టర్ బిళ్ళ పూర్ణ చంద్రరావు 51116/-, కె.ఎన్.. రాజశేఖర్, హైదరాబాద్ వాస్త వ్యులు 25200/- లు, బెజవాడ లక్ష్మీ కాంతారావు 25000/- రూపాయలు, కాజా శ్రీనివాసరావు 10011/- రూపాయలు, గుడిపూడి హరిబాబు జ్ఞాపకార్థం శివ నాగ కుమారి 10116/-లు విరాళాలను కమిటీ పెద్దలు ఎస్ఇఆర్ఎం విద్యా సంస్థల కార్యదర్శి, ఎఎంసి మాజీ చైర్మన్ వల్లభనేని వెంకట్రావు కు అందచేసారు. కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షులు కొసరాజు బాపయ్య చౌదరి, ఎఎంసి చైర్మన్ పొట్లూరి రవికుమార్, పిఏసిఎస్ అధ్యక్షులు యెనిగళ్ళ నాగేశ్వరరావు, కమిటీ నాయకులు వల్లభనేని సుబ్బారావు, పోలవరపు వెంకట్రావు, ఈడ్పుగంటి ఉమామహేశ్వరరావు, అడుసుమిల్లి సుబ్బయ్య, మురాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# విజయవాడ ఉత్సవ్ సమావేశంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు



## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ కేశినేని శివనాథ్, ఉమ్మడి కృష్ణా జిల్లా ప్రజాప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు

## శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మ బహుకరించిన ఎంపీ కేశినేని శివనాథ్



**విజయవాడ మేజర్ న్యూస్ :** రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ఎన్టీఆర్ జిల్లా ఇన్చార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా విజయవాడ ఉత్సవ్ సమావేశంలో జరిగాయి. సోసైటీ ఫర్ వైబ్రెంట్ విజయవాడ సంస్థ ఆధ్వర్యంలో నగరంలోని ఫార్చ్యూన్ మురళి హోటల్లో మంగళవారం విజయవాడ ఉత్సవ్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు మంత్రులు పార్థసారిథి, కొల్లు రవీంద్ర, ఎంపీ కేశినేని శివనాథ్, ఉమ్మడి కష్ణాజిల్లా ప్రజా ప్రతినిధులు, టీడీపీ రాష్ట్ర నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసిన సత్యకుమార్ యాదవ్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మంత్రి సత్యకుమార్ యాదవ్ ను శాలువాతో సత్కరించి కొండపల్లి బొమ్మ ఎంపీ కేశినేని శివనాథ్ బహుకరించారు.మంత్రి సత్యకుమార్ యాదవ్ కు పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్, ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, తంగిరాల సౌమ్య, శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), వసంత వెంకట కృష్ణ ప్రసాద్, కాగిత కృష్ణ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, బోడే ప్రసాద్, వర్ల కుమార్ రాజా, యార్లగడ్డ వెంకట్రావు, వెస్ట్ ఎమ్మెల్యే కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి పుల్లారావు, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు తనయుడు బొండా సిద్దార్థ, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, మాజీ ఎమెల్సీ బుద్దా వెంకన్న, టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా, రాష్ట్ర పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఎన్.టి.ఆర్. జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, కె.డి.సి.సి బ్యాంక్ చైర్మన్ నెట్టెం రఘురామ్, రాష్ట్ర నాగవంశం సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ ఎరుబోతు రమణ, రాష్ట్ర సామాజిక సంక్షేమ బోర్డు చైర్మన్ పోతిన బాల కోటయ్య, రాష్ట్ర నగరాల సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ మరుపిళ్ల తిరుమలరావు, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేష్, ఏపీ బిల్డింగ్ అదర్ కనస్ట్రక్షన్ వర్కర్స్ అడ్వయిజరీ కమిటీ చైర్మన్ గొట్టుముక్కల రఘురామరాజు, శాలివాహన సంక్షేమ కార్పొరేషన్ చైర్మన్ పేరేపి ఈశ్వర్, గౌడ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ వీరంకి గురుమూర్తి, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, విజయ డెయిరీ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయ భాను, బిజెపి జిల్లా అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, జనసేన రాష్ట్ర నాయకులు అమ్మిశెట్టి వాసు, టీడీపీ రాష్ట్ర కార్యదర్శులు ఎమ్.ఎస్.బేగ్, బొప్పన భవకుమార్, ముమ్మనేని ప్రసాద్ లతో పాటు ఎన్డీయే కూటమి నాయకులు, కార్యకర్తలు, నగర ప్రముఖులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# మత్తు పదార్థాల విక్రయాలను ఉక్కుపాదంతో అణిచివేస్తాం : యార్లగడ్డ



**గన్నవరం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో గంజాయి, నల్లమందు, కోకైన్ వంటి మత్తు పదార్థాల విక్రయాలను ఉక్కు పాదం తో అణచి వేసి యువత బంగారు భవిష్యత్తును కాపాడతామని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు భరోసా ఇచ్చారు. విజయవాడ రూరల్ మండలం నున్న గ్రామంలోని ఇండ్లాస్ శాంతి వనం రిహాబిలేషన్ కేంద్రాన్ని మంగళవారం ఉదయం త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డితో కలసి సందర్శించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఎమ్మెల్యే వెంకట్రావ్ మాట్లాడుతూ గత ఐదేళ్లు రాష్ట్రంలో మత్తు పదార్థాల వినియోగం విచ్చలవిడిగా పెరగటంతో దానికి బానిసలైన యువత తమ బంగారు భవిష్యత్తు నాశనం చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో మత్తు పదార్థాల విక్రయాలు, రవాణాను సమర్థవంతంగా అడ్డుకున్నామన్నారు. ప్రభుత్వం ఎంత కఠినంగా వ్యవహరించినా దొంగచాటు గా అడపా దడపా విక్రయాలు కొనసాగుతున్నాయని వాటిని పూర్తిగా నిర్మూలించేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృతనిశ్చయంతో ఉన్నారని పేర్కొన్నారు. గన్నవరం నియోజకవర్గంలోని నున్న గ్రామంలో డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి 11 సంవత్సరాల క్రితం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఇప్పటివరకు డ్రగ్స్ కి బానిసలుగా మారిన వాళ్ళు, మానసిక సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఐదువేల మందికి చికిత్స చేసి వారిని సాధారణ మనుషులు గా మార్చి జన జీవనస్రవంతిలోకి తీసుకు రావటం అభినందనీయమన్నారు. ఈ శాంతి వనానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని కోరారని ఆర్టీసీ చైర్మన్, అధికారులతో మాట్లాడి సత్వరమే బస్సు ఏర్పాటు చేస్తామని యార్లగడ్డ హామీ ఇచ్చారు. రాజకీయాల్లో చేరిన నాటి నుండి బిజెపి లోనే ఉంటూ 1983 లో ఎన్టీఆర్ కి ద్రోహం జరిగిన సమయంలో ఎన్టీఆర్ కి అండగా నిలిచిన వ్యక్తి ఇంద్రసేనారెడ్డి అని గుర్తు చేశారు. ఆ సమయంలో ఆయన తన ఎమ్మెల్యే పదవిని త్యజించి రోడ్డెక్కి పోరాడారని, అటువంటి కమిట్మెంట్ ఉన్న నాయకులను నేటితరం యువత స్ఫూర్తిగా తీసుకోవాలని యార్లగడ్డ పిలుపునిచ్చారు. ఆనాడు ధర్మ పరిరక్షణకు కృషి చేసిన ఇంద్రసేనారెడ్డి నేడు గవర్నర్ గా త్రిపుర ప్రజలకు అమూల్యమైన సేవలు అందిస్తున్నారని కితాభిచ్చారు. ఇంద్రసేనారెడ్డి తో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని యార్లగడ్డ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు గోడళ్ల చిన్న రామారావు, డాక్టర్ ఇండ్ల రామసుబ్బారెడ్డి, డాక్టర్ విశాల్ తదితరులు పాల్గొన్నారు.

# రెండవ రోజు కొనసాగిన కలెక్టర్ల సదస్సులో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** మంగళవారం అమరావతి రాష్ట్ర సచివాలయంలోని ఐదవ బ్లాక్‌లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రెండవ రోజు కొనసాగిన కలెక్టర్ల సదస్సులో కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వివిధ అంశాలపై చర్చించి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఉదయం సెషన్ లో స్వర్ణ భారత్ మిషన్ చర్చ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కలెక్టర్లతో ముఖాముఖి మాట్లాడుతున్న సమయంలో జిల్లా కలెక్టర్, కృష్ణా జిల్లాలో చెత్త సేకరణ సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని వివరిస్తూ, ప్రస్తుతం మచిలీపట్నం నగర కార్పొరేషన్ పరిధిలోని చెత్తను డంపింగ్ యార్డు నుంచి గుంటూరులోని జిందాల్ సిమెంట్ ఫ్యాక్టరీకి తరలించేందుకు మచిలీపట్నం కార్పొరేషన్‌కు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ నుంచి రెండు పెద్ద కంపాక్టర్ వాహనాలను మంజూరు చేశారని, వాటితో పట్టణ ప్రాంతానికి సంబంధిన చెత్త మొత్తాన్ని తరలిస్తున్నామని తెలిపారు. అదే రీతిలో గ్రామ పంచాయతీల్లోని చెత్తను సైతం తరలించేందుకు జిల్లాకు కనీసం మరో రెండు కంపాక్టర్ వాహనాలను సమకూర్చినట్లయితే, ఆ చెత్తను కూడా సమర్థవంతంగా తరలిస్తామని, అవసరమైతే అందుకు అయ్యే నిర్వహణ ఖర్చులను జిల్లా పంచాయతీ నిధుల నుండి భరిస్తామని తెలిపారు. ముఖ్యంగా జాతీయ రహదారుల వెంబడి ఉన్న గ్రామ పంచాయతీల్లోని చెత్తను తరలించేందుకు ఈ వాహనాలు ఎంతైనా అవసరం అని, వాటిని మంజూరు చేయవలసిందిగా ముఖ్యమంత్రిని కోరారు. అందుకు సంబంధించి నిధులు మంజూరు చేస్తామని తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఉన్నతాధికారులకు సూచించారు.



## ఘనంగా మంత్రి సత్యకుమార్ జన్మదిన వేడుకలు

**గన్నవరం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** గన్నవరం మండల కేంద్రం పి.ఆర్.కే. ఫౌండేషన్ చైర్మన్ పారా రామకృష్ణ ఆధ్వర్యంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. పంచాయతీ కార్యాలయ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా పి.ఆర్.కే. ఫౌండేషన్ అధినేత పారా రామకృష్ణ, సర్పంచ్ నిడుమర్తి సౌజన్య, బీజేపీ నాయకులు నిడుమర్తి నాగేశ్వరరావు, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి శేషుకుమార్ తదితరులు పాల్గొన్నారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పారా రామకృష్ణ మాట్లాడుతూ.. మంత్రి సత్యకుమార్ వైద్య ఆరోగ్య శాఖలో వినూత్న మార్పులు చేస్తూ సామాన్య ప్రజలకు మేలు కలిగిస్తున్నారు. ఆయన కృషి, నిజాయితీ, ప్రజాసేవ పట్ల అంకితభావం ఎనలేనిది. ప్రజల సమస్యలను విని పరిష్కరించేందుకు ఎల్లప్పుడూ ముందుంటారు. సమాజానికి చేరువై నిరంతరం కష్టపడే నాయకుడిగా ఆయన ప్రత్యేకమైన వ్యక్తిత్వం కలిగినవారు అని కొనియాడారు. అలాగే సత్యకుమార్ యాదవ్ ఆరోగ్యం, ఆనందం, ఆయుష్షు పొందాలని, ప్రజల ఆశీర్వాదాలు ఎల్లప్పుడూ ఆయన వెంట నడవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.

## కృష్ణా కలెక్టర్‌ని మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు



**మచిలీపట్నం మేజర్ న్యూస్ :** కృష్ణాజిల్లాకు నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి. విద్యాసాగర్ నాయుడు బాధ్యతల స్వీకరణ తర్వాత మంగళవారం ఫోరంకిలోని మురళి రిసార్ట్స్‌లో జిల్లా కలెక్టర్ డీ.కే బాలాజీని మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

## త్రిపుర గవర్నర్‌కి ఘన స్వాగతం



**గన్నవరం, సెప్టెంబర్ 16, మేజర్ న్యూస్ :** త్రిపుర రాష్ట్ర గవర్నర్ ఎన్. ఇంద్రసేనారెడ్డి మంగళవారం ఉదయం గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్న సందర్భంగా ఘన స్వాగతం లభించింది. కృష్ణా జిల్లా పెనమలూరు మండలంలోని పోరంకి మురళి రిసార్ట్స్‌లో మంగళవారం సాయంత్రం 5 గంటలకు జరగనున్న ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమం సజీవ చరిత్ర పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేందుకు జిల్లాకు విచ్చేసిన ఆయనకు, కె.ఆర్.ఆర్.సి. ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్, గుడివాడ ఇన్‌చార్జ్ ఆర్డీఓ శ్రీదేవి మొక్కను అందజేసి మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గన్నవరం తహసిల్దారు శివయ్య, ప్రోటోకాల్ అధికారి తులసి, ఆప్కాబ్ మాజీ చైర్మన్ టీడీ జనార్ధన్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పివిఎన్ మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య నందు నందిగామ టౌన్, నందిగామ రూరల్, కంచికచర్ల, వీరులపాడు, చందర్లపాడు మండలాల్లో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఇట్లు ఎన్.వెంకట్, ఎన్టీఆర్ - కృష్ణా బ్యూరో

ఫోన్ : 9642 980 999